నవతెలంగాణ

1

మెదక్

సోమవారం | 17 మార్చి 2025 | www.navatelangana.com

మా సమస్యలు అసెంబ్లీలో చర్చకు వచ్చేనా

మా ఎమ్మెల్యే మాట్లాడేనా..?

నవతెలంగాణ-సిద్ధిపేట



తలాపున పారుతుంది గోదావరి, మా పంట పొలాలు మాత్రం ఎండిపోతున్నాయని రైతులు ఆవేదన చెందుతున్నారు. మూడు టీఎంసీలతో నిర్మాణం చేపట్టిన రంగనాయక సాగర్‌కు పిల్ల కాలువలను పంట పొలాలకు తవ్వకపోవడంతో సిద్దిపేట నియోజకవర్గంలోని ఆయా మండలాల్లో పంటలు నీరు అందక ఎండిపోతున్నాయి. భూ సేకరణ జరగకపోవడంతో కాలువలు తవ్వడం లేదని ఇరిగేషన్ అధికారులు చెబుతున్నారు. భూసేకరణపై మాజీ మంత్రి హరీశ్ రావు ఈ బడ్జెట్ సమావేశాల్లో అసెంబ్లీలో మాట్లాడి, ప్రభుత్వానికి సూచనలు, సలహాలు ఇచ్చి సమస్యను పరిష్కరించేనా అని నియోజకవర్గ రైతులు ఎదురుచూస్తున్నారు. రంగనాయక సాగర్ నిర్మాణం చేపట్టినప్పటికీ అనుకున్న ఫలితాన్ని అందుకోలేకపోతున్నారు. నియోజకవర్గంలో రైల్వే లైను, రైల్వే స్టేషన్ నిర్మాణంలో భూములు కోల్పోయిన రైతులకు, భూ బాధితుల కోసం అసెంబ్లీలో చర్చకు వచ్చేనా, తమకు సహాయం అందేనా అని భూ బాధితులు ఎదురుచూస్తున్నారు.

కాంగ్రెస్ వాళ్లకు కళ్లుంటే చిన్నకోడూరు వచ్చి చూడండి

మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్ రావు

నవతెలంగాణ- సిద్దిపేట



కాంగ్రెసోళ్లకు కళ్లు ఉంటే చిన్నకోడూరుకి వచ్చి చూడండనీ, కేసీఆర్ కట్టిన కాళేశ్వరం ప్రాజెక్టు నీళ్లు పరవళ్లు తొక్కుతున్నాయని మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్ రావు అన్నారు. ఆదివారం చిన్నకోడూరు మండలం కేంద్రం బెల్లం కుంటకు వెళ్లే కాలువ వద్ద నీళ్లు వదిలిన సందర్భంగా ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఒక వైపు ఎండలు మండుతున్నాయని, మరో వైపు కాళేశ్వరం జలాలతో చెరువులు మత్తళ్లు దుంకుతున్నాయన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు పనికి రాదు అన్న కాంగ్రెసోళ్లు ఇక్కడికి వచ్చి చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు మాణిక్య రెడ్డి, రాధాకృష్ణ శర్మ, శ్రీనివాస్, ఉమేష్ చంద్ర, జంగిటి శీను, తదితరులు పాల్గొన్నారు.

దొంగతనానికి వెళ్లి కరెంటు షాక్‌తో వ్యక్తి మృతి

నవతెలంగాణ-జోగిపేట

కరెంటు వైర్లు దొంగతనం చేస్తుండగా ఆకస్మాత్తుగా విద్యుత్ షాక్ తగిలి ఓ వ్యక్తి మృతి చెందాడు. ఈ ఘటన శనివారం అర్ధరాత్రి జరిగింది. ఎస్ఐ పాండు తెలిపిన వివరాల ప్రకారం.. పట్టణంలోని ఇంద్ర కాలనీకి చెందిన చిత్తారి సంగమేశ్వర్ (30) మున్సిపల్ శివారులోని కరెంటు వైర్ కట్ చేస్తుండగా విద్యుత్ షాక్ తగిలి అక్కడికక్కడే మృతి చెందాడు. మృతుడి భార్య చిత్తారి దుర్గమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు జరుగుతున్నట్లు ఎస్సై తెలిపారు. మృతుడికి ముగ్గురు పిల్లలు ఉన్నారు.

ముదిరాజ్‌లను బీసీ(ఏ)లోకి మార్చే ప్రక్రియ వేగవంతం చేయాలి

నవతెలంగాణ-జోగిపేట



సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం ముదిరాజ్ కులస్తులను బీసీ డీ నుంచి ఏలోకి మార్చే ప్రక్రియను త్వరగా పూర్తిచేయాలని ముదిరాజ్ సంక్షేమ సమితి కన్వీనర్ బానిస నారాయణ ముదిరాజ్ అన్నారు. ఈ మేరకు ఆదివారం హైదరాబాద్‌లో ముదిరాజ్ సంక్షేమ సమితి రాష్ట్ర అధ్యక్షులు అల్లాదుర్గం సురేష్‌తో కలిసి బీసీ కమిషన్ చైర్మెన్ నిరంజన్‌ను కలిసి ముదిరాజుల చిరకాల వాంఛ జీవో 15/2009 అమలు చేయాలని వినతి పత్రం అందజేశారు. దీనికి చైర్మెన్ సానుకూలంగా స్పందించినట్టు చెప్పారు. తెలంగాణ బిసి కులగనన వివరాలు రాగానే ఈ అంశాన్ని పరిగణనలోకి తీసుకుంటామని రాష్ట్ర ప్రభుత్వం హామీ ఇచ్చిన నేప థ్యంలో త్వరగా రిపోర్టు పూర్తి చేయాలని సూచించినట్టు ఆయన తెలిపారు. ముదిరాజులకు న్యాయం చేయాలని కోరినట్లు ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ముదిరాజ్ సంక్షేమ సమితి ప్రధాన కార్యదర్శి బాలు గారి నర్సింలు, నారాయణఖేడ్ మాజీ ఎంపీపీ అల్కారి సత్యనారాయణ, రంగి శ్రీనివాస్, మాసాయిపేట శివకుమార్, మాసాయిపేట శ్రీనివాస్, కిరణ్ ముదిరాజ్‌లు పాల్గొన్నారు.

రూ.30 లక్షలతో సీసీ డ్రయినేజీ పనులు ప్రారంభం



నవతెలంగాణ-మునిపల్లి

మండల పరిధిలోని పెద్దచల్మెడ గ్రామంలో రూ.30 లక్షల నిధులతో సీసీ డ్రైనేజీ పనులు ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ గ్రామాధ్యక్షులు ప్రభాకర్ మాటాడుతూ.. గ్రామాల అభివృద్ధి కాంగ్రెస్ ప్రభుత్వం తోనే సాధ్యమన్నారు. మంత్రి దామోదర రాజనర్సింహ సహకారంతో గ్రామానికి రూ.30 లక్షల నిధులు మంజూరు అయ్యాయన్నారు. ఈ కార్యక్రమంలోయూత్ అధ్యక్షుడులు ఇస్మాయిల్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు అంజిరెడ్డి, బాబూమియా,రాజ్ పంతులు, రాచ్చన్న గౌడ్,సుధాకర్, భాస్కర్, రాజు, విజయ్, మైబు తదితరులు పాల్గొన్నారు.

6వ రోజు చేరిన ఎమ్మార్పీఎస్ రిలే నిరసన దీక్షలు

నవతెలంగాణ-సంగారెడ్డి



ఎస్సీ వర్గీకరణ చట్టబద్ధత అయిన తర్వాతనే ఉద్యోగ నియమకాలు చేపట్టాలని పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఆదేశాలతో సంగారెడ్డి జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట రామ్‌చందర్ మాదిగ ఎంఈఎఫ్ జిల్లా అధ్యక్షులు అధ్యక్షతన చేపట్టిన నిరసన దీక్షలు ఆదివారానికి 6వ రోజుకు చేరాయి. ఈ సందర్భంగా ఎంఈఎఫ్ జాతీయ ఉపాధ్యక్షులు ఎర్రోళ్ల నరసింహులు మాదిగ మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం మాదిగలకు ఇచ్చిన హామీ నిలబెట్టుకో వాలన్నారు. ఎస్సీ వర్గీకరణ చట్టబద్ధత అయ్యేంతవరకు ఉద్యోగ నియమకాలు ఆపాలన్నారు. మాదిగ కులాల నిరుద్యోగులకు న్యాయం చేయాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి, మాతంగి చిరంజీవి మాదిగ,మార్పు కళామండలి వ్యవస్థాపక అధ్యక్షులు ఎన్నార్, ఎస్సీ ఎస్టీ సంగారెడ్డి జిల్లా అధ్యక్షులు పెద్దాపురం దుర్గయ్య, ఎంఈఎఫ్ సంగారెడ్డి ప్రధాన కార్యదర్శి స్వామినాథ్ వరప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

నీరా కేఫ్‌ను టాడి కార్పొరేషన్‌కు అప్పజెప్పడం పట్ల హర్షం



నవతెలంగాణ-సంగారెడ్డి/మునిపల్లి

నీరా కేఫ్‌ను టాడి కార్పొరేషన్‌కు ప్రభుత్వం అప్పజెప్పడం పట్ల కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి రమేష్ గౌడ్ హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వం ఉన్నప్పుడు నీరా కేఫ్‌ని వేలంపాట వేస్తే మొట్టమొదట తమ సంఘమే స్పందించిదన్నారు. అన్ని సంఘాలను పిలిచి రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించి రిప్రజెంటేషన్‌ను అధికారులకి ఇచ్చినట్టు గుర్తు చేశారు. దాంతో ప్రభుత్వం వెనక్కి తీసుకుందన్నారు. కొత్త ప్రభుత్వం రాగానే పొన్నం ప్రభాకర్‌కి, జూపల్లి కృష్ణారావుకి, అధికారులకు ఈ విషయంపై వినతిపత్రం ఇచ్చామన్నారు. టాడి కార్పొరేషన్ ఎండి ఉదయ ప్రకాష్ ద్వారా దీనికి సంబంధించి ఎప్పటికప్పుడు సెక్షన్ ఆఫీసర్ పాముకుంట్ల రవీందర్ గౌడ్ అధికారులకు, మంత్రులకు వినతిపత్రాలు అందజేశామన్నారు. పొన్నం ప్రభాకర్ చొరవతో దీనిని బేస్ చేసుకుని ప్రిన్సిపల్ సెక్రటరీ నీరా కేఫ్‌ను టాడీ కార్పొరేషన్‌కు అప్పగించాలని సర్క్యులర్ కూడా జారీ చేశారన్నారు. పదేపదే పొన్నం దృష్టికి తీసుకువెళ్లడంతోనే ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకున్నదని సంతోషం వ్యక్తం చేశారు.

రెడ్డి జాతి అభ్యున్నతికి కృషి చేయాలి

నవతెలంగాణ-ఐడీఏబొల్లారం



రెడ్డి జాతి అభ్యున్నతికి సంక్షేమ సంఘం కృషి చేయాలని రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు, బొల్లారం మున్సిపల్ మాజీ కౌన్సిలర్ వి.చంద్రారెడ్డి అన్నారు. గుమ్మడిదల మండల కేంద్రంలో నూతనంగా ఏర్పాటు చేసిన రెడ్డి సంక్షేమ సంఘం ప్రారంభోత్సవంలో ఆయన ముఖ్యఅతిథిగా ఆదివారం పాల్గొన్నారు. ఈ సందర్భంగా చంద్రారెడ్డి మాట్లాడుతూ.. రెడ్డి సంక్షేమ సంఘం ద్వారా సామాజిక సేవా కార్యక్రమాలను చేపడుతూ రెడ్డి జాతి అభ్యున్నతికి కృషి చేయా లని పిలుపునిచ్చారు. సంఘం ప్రారంభోత్సవం పై శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా సంక్షేమ సంఘం సభ్యులు ఆయనను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో రెడ్డి సంక్షేమ సంఘం ప్రతినిధులు, సభ్యులు, మున్సిపల్ నాయకులు చంద్రారెడ్డి, చక్రపాణి తదితరులు పాల్గొన్నారు.

ఎస్ఐని కలిసిన కాంగ్రెస్ నాయకులు



నవతెలంగాణ-కొండాపూర్

కొండాపూర్ ఎస్ఐగా ఇటీవలే బాధ్యతలు చేపట్టిన భరత్ కుమార్ రెడ్డిని మండల కాంగ్రెస్ నాయకులు ఆదివారం మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ.. శాంతిభద్రతల పట్ల, అహర్నిశలు కంటికి రెప్పలా ప్రజలను కాపాడేది పోలీసులే అన్నారు. అనంతరం పుష్పగుచ్ఛం ఇచ్చి, శాలువాతో సన్మానించారు.

డంపింగ్ యార్డ్‌కు వ్యతిరేకంగా కొనసాగుతున్న రిలే నిరాహార దీక్షలు



నవతెలంగాణ-నర్సాపూర్

గుమ్మడిదల మండల పరిధిలోని ప్యారా నగర్ గ్రామ సమీపంలో నిర్మిస్తున్న డంపింగ్ యార్డ్‌కు వ్యతిరేకంగా నర్సాపూర్ పట్టణంలో నిర్వహిస్తున్న రిలే నిరాహార దీక్షలు కొనసాగుతున్నాయి. ఆదివారం కొనసాగిన ఈ దీక్షలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మురళీధర్ యాదవ్, మాజీ కౌన్సిలర్ బుచ్చేష్ యాదవ్, దిగంబర్, కొండ కుమార్, రాజు తదితరులు కూర్చున్నారు.

అసెంబ్లీ సమావేశాలను స్తంభింపజేస్తాం

- డంపింగ్‌యార్డ్ రద్దు చేయకపోతే ఉద్యమం ఉధృతం
- హైదరాబాద్ ధర్నా చౌక్ వద్ద ధర్నాకు సైతం సిద్ధం
- ప్రజా సంఘాల పోరాట వేదిక కన్వీనర్ కే.రాజయ్య, సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి జయరాజు
- డంపింగ్‌యార్డ్ వద్దని సంతకాల సేకరణ



నవతెలంగాణ-గుమ్మడిదల

మండల పరిధిలోని నల్లవల్లి పంచాయతీ పరిధిలో డంపింగ్ యార్డ్‌ను వెంటనే రద్దు చేయకపోతే అసెంబ్లీ సమావేశాలను స్తంభింప చేస్తామని ప్రజా సంఘాల పోరాట వేదిక కన్వీనర్ కే రాజయ్య, సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి జయరాజు రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించా రు. అంతేకా కుండా హైదరాబాద్ ధర్నా చౌక్ వద్ద మండల ప్రజలతో కలిసి భారీఎత్తున ధర్నా నిర్వహిస్తామన్నారు. మండల జేఏసీ ఆధ్వర్యంలో కానుకుంట, అనంతారం, గుమ్మడిదల, బొంత పల్లి, దోమ డుగు, అన్నారం, మంబాపూర్ గ్రామాల్లో డంపి ంగ్ యార్డ్‌కు వ్యతిరేకంగా ప్రజలతో సంతకాల సేకరణ కార్యక్రమాన్ని ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా రాజయ్య మాట్లాడుతూ.. డంపుయార్డ్‌ను రద్దు చేయా లని 40 రోజుల నుంచి ఉద్యమిస్తుంటే ప్రభుత్వంలో ఏమాత్రం కదిలిక రావడం లేదన్నారు. ఈ అసెంబ్లీ సమావేశాల్లోనే డం పింగ్‌యార్డ్ ఎత్తివేసే దిశగా ముఖ్యమంత్రి ప్రకటన చేయా లన్నారు. కాగా ఇది రెండు జిల్లాలు, రెండు నియోజకవర్గాలు సుమారు 50 గ్రామాల కాలుష్య సమస్య అన్నారు. డంపింగ్‌యార్డ్ వస్తే మంజీరా నీరు కూడా కలుషితం అవుతు ందన్నారు. ప్రజలు లేని చోట ఎవరికి హాని కలగని స్థలంలో డంపింగ్‌యార్డ్‌ను ఏర్పాటు చేయాలని సూచించారు. ప్రభుత్వం ఏకపక్షంగా నిర్ణయాలు తీసుకోవద్దని.. ప్రజాభిప్రాయ సేకరణ చేసిన తర్వాతే ఇలాంటి నిర్ణయాలు తీసుకోవాల న్నారు. అన్ని గ్రామాల్లో ప్రజా భిప్రాయ సేకరణ చేయాలని డిమాండ్ చేశారు. అలాగే ఫారెస్ట్, పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ అధికారులు ఇచ్చిన అనుమతులను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. డంప్‌యార్డ్ వల్ల ఈ ప్రాం తంలో భూములన్నీ పంటలు పండే అస్తిత్వాన్ని కోల్పోతా యని ఆవేదన వ్యక్తం చేశారు. జవహర్‌నగర్‌లో ఇలాగే జరి గిందన్నారు. పశువులు కూడా నీళ్లుతాగ లేని దుస్థితి ఏర్పడు తుందన్నారు. దీంతో భవిష్యత్ తరాలకు తీవ్రమైన ముప్పుగా వాటిల్లే పరిస్థితి ఉందన్నారు. డంపింగ్‌యార్డ్‌ను రద్దు చేస్తు న్నట్టు అసెంబ్లీ సమావేశాల్లో ప్రకటన చేయకపోతే హైదరా బాద్‌కి వస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో అత్తిమే లి మాణిక్యం, నర్సింలు, నాగేశ్వరరావు, రాజయ్య, యాదగిరి, విద్యాసాగర్, అశోక్, ప్రవీణ్, ప్రభు తదితరులు పాల్గొన్నారు

మహా సముద్రం గండిని పరిశీలించిన మంత్రి



నవతెలంగాణ-హుస్నాబాద్ రూరల్

హుస్నాబాద్ మండలంలోని ఉమ్మాపూర్ గ్రామ శివారులోని మహాసముద్రం గండిని ఆదివారం రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ పరిశీలించారు. టూరిజం కారిడార్‌లో భాగంగా మహా సముద్రం గండి అభివృద్ధిపై స్థానిక నేతలతో చర్చించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, టూరిజం శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు సహకారంతో త్వరలో రూ.10 కోట్లతో మహా సముద్రం గండి టూరిజం అభివృద్ధికి ప్రత్యేక యాక్షన్ ప్లాన్ చేస్తున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంధాలయ చైర్మన్ కేడం లింగమూర్తి, సింగిల్ విండో చైర్మన్ బొలిశెట్టి శివయ్య, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బంక చందు, చిత్తారి రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

పీఆర్సీ నివేదిక వెలువరించాలి

- రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు డీఏలు ప్రకటించాలి
- బడ్జెట్లో విద్యారంగానికి 30 శాతం కేటాయించాలి
- టీఎస్‌యూటీఎఫ్ రాష్ట్ర నాయకులు టి.లక్ష్మారెడ్డి, వై.జ్ఞాన మంజరి

నవతెలంగాణ-సంగారెడ్డి

పీఆర్సీ నివేదిక వెలువరించాలని.. రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు డీఏలు ప్రకటించాలని టీఎస్‌యూటీఎఫ్ రాష్ట్ర నాయకులు టి.లక్ష్మారెడ్డి, వై.జ్ఞాన మంజరి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ సంగారెడ్డి జిల్లా కమిటీ సమావేశాన్ని కేకే భవన్‌లో ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు మెరుగైన పిఆర్సి ఇవ్వాల్సిన అవసరంప్రభుత్వంపైనే ఉన్నదన్నారు. పీఆర్సీ నివేదిక వెంటనే బహిర్గతపరిచి ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాల నాయకత్వంతో చర్చించి పిఆర్సి ప్రకటించాలని డిమాండ్ చేశారు. ఇప్పటివరకు రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు ప్రభుత్వం ఇవ్వాల్సిన డీఏలు 5 దఫాలుగా బకాయి ఉన్నాయన్నారు. వాటిని కూడా వెంటనే ప్రకటించాలన్నారు. రాష్ట్ర బడ్జెట్ సమావేశాలు ప్రారంభమైన సందర్భంగా బడ్జెట్లో విద్యారంగానికి 30శాతం నిధులు కేటాయించి విద్యారంగ అభివృద్ధికి బాటలు వేయాలని కోరారు. ఇప్పటికే స్థాపించబడి భవనాలు ఉన్న ప్రభుత్వ పాఠశాలలను బాగుపరిచి అవసరమైనంత మేర ఉపాధ్యాయులను కేటాయించి మౌలిక సదుపాయాలను అభివృద్ధిపరిచి ఎక్కువమంది విద్యార్థులను ఆకర్షించే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలన్నారు. సంగారెడ్డి జిల్లాలో విద్యారంగ అభివృద్ధి, ఉపాధ్యాయ సంక్షేమం కోసం టీఎస్‌యూటీఎఫ్ నిరంతరం పనిచేస్తుందన్నారు. టీఎస్‌యూటీఎఫ్ సభ్యులు.. సంఘం నడుపుతున్న ఫ్యామిలీ వెల్ఫేర్ ఫండ్ సభ్యులుగా హత్నూర మండలంలో పనిచేస్తున్న సముద్రాల పద్మావతి అనే టీచర్ ఇటీవల మరణించిన సందర్భంగా వారి కుటుంబానికి ఎఫ్ డబ్ల్యూ ఎఫ్ సంఘీభావ నిధి నుంచి రూ.6 లక్షల చెక్కును అందజేశారు. ఈ కార్యక్రమంలో టీఎస్ యుటిఎఫ్ సంగారెడ్డి జిల్లా అధ్యక్షులు కే. అశోక్, ప్రధాన కార్యదర్శి బి. సాయిలు ఉపాధ్యక్షులు ఎం. సువర్ణ, కాశీనాథ్, జిల్లా కార్యదర్శులు బి. అరుణశ్రీ ,ఎం. శామయ్య, సాయితేజ, యేశప్ప తదితరులు పాల్గొన్నారు.



సాయుధ రైతాంగ పోరాటం స్ఫూర్తితో ప్రజా ఉద్యమాలు

- సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు చుక్క రాములు
- సంగారెడ్డిలో కామ్రేడ్ చుక్క నర్సయ్య వర్ధంతి

నవతెలంగాణ-సంగారెడ్డి

తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటం స్ఫూర్తితో ప్రజా సమస్యల పరిష్కారం కోసం పోరాటాలు నిర్వహిస్తామని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు చుక్క రాములు అన్నారు. తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట నాయకులు కామ్రేడ్ చుక్క నర్సయ్య 11వ వర్ధంతిని సంగారెడ్డిలోని కేవల్ కిషన్ భవన్‌లో ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా చుక్క నర్సయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా చుక్క రాములు హాజరై మాట్లాడుతూ.. భూమి కోసం, భుక్తి కోసం, వెట్టి చాకిరి నుంచి విముక్తి కోసం.. భూస్వాములు, జమీందారులు రజాకార్ల, నిజాం నిరంకుశత్వానికి వ్యతిరేకంగా తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటం కమ్యూనిస్టుల నాయకత్వంలో జరిగిందన్నారు. ఎర్ర జెండా పట్టుకొని కుల, మతాలకు అతీతంగా.. దోపిడికి వ్యతిరేకంగా పోరాడారని ఆ చారిత్రాత్మకమైన పోరాటంలో కామ్రేడ్ చుక్క నర్సయ్య పాల్గొన్నారన్నారు. ప్రస్తుతం దేశంలో రైతులు కార్మికులు పేదలకు వ్యతిరేకమైన విధానాలు ప్రభుత్వాలు అమలు చేస్తున్నాయన్నారు. మతం పేరుతో మారణహోమం సృష్టించే ప్రయత్నం జరుగుతుంద న్నారు. తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటం స్ఫూర్తితో ప్రజా స్వామ్యాన్ని ప్రజల హక్కుల్ని కాపాడుకోవాలని అందుకు ప్రజలు ఐక్యమత్యంతో పోరాడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి జి. జయరాజు, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు అతిమేల మానిక్, జి. సాయిలు ఎం. నరసింహులు, జిల్లా కమిటీ సభ్యులు యాదగిరి, విద్యాసాగర్, బి.నాగేశ్వరరావు, నాయకులు అశోక్, రాజయ్య, బాగా రెడ్డి, సురేష్ తదితరులు పాల్గొన్నారు.



25శాతం రాయితీని సద్వినియోగం చేసుకోండి

మున్సిపల్ కమిషనర్ జ్యోతి రెడ్డి

నవతెలంగాణ-అమీన్‌పూర్



రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న ఎల్ఆంఎస్‌ను అమీన్‌పూర్ మున్సిపాలిటీ ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని కమిషనర్ జ్యోతి రెడ్డి కోరారు. మున్సిపల్ కార్యాలయంలో ఆదివారం ఏర్పాటుచేసిన ప్రత్యేక హెల్ప్ డెస్క్‌లో 54 మంది దరఖాస్తుదారులు ఎల్ఆర్ఎస్‌ను చెల్లించారు. ఈ సందర్భంగా వారిని కమిషనర్ అభినందించారు. 25శాతం రాయితీతో ఈనెల చివరి వరకు ఉన్న అవకాశాన్ని వినియోగించుకునేందుకు కలెక్టర్ ఆదేశాలతో ఎల్ఆర్ఎస్ ప్రత్యేక హెల్ప్ డేస్ ఏర్పాటు చేశామన్నారు. ప్రతీరోజు ప్రజలకు ఫోన్ కాల్స్ ద్వారా సమాచారం అందించడం ఎల్ఆర్ఎస్ రుసుము రాయితీపై అవగాహన కల్పించడం జరిగిందన్నారు. దీనికి సంబంధించి మున్సిపాలిటీ పరిధిలో ఇప్పటికే బ్యానర్లు, వాల్ పోస్టర్లు, అడ్వర్టైజ్మెంట్ బోర్డులు ఏర్పాటు చేస్తున్నామన్నారు. కాల్ సెంటర్ సిబ్బంది ద్వార ఎల్ఆర్ఎస్ దరఖాస్తుదారులకు ప్రతిరోజు అవగాహన కల్పిస్తున్నామన్నారు. ఈనెల 31 చివరి తేదీ ఉన్నందున ప్రజలందరూ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో టౌన్ ప్లానింగ్ అధికారి పవన్, ఆర్వో మనోహర్, సిబ్బంది పాల్గొన్నారు.

నిజాయితీని చాటుకున్న భూపాల్ రెడ్డి

నవతెలంగాణ-కొండాపూర్



ఈ కాలంలో ఎవరైనా పది రూపాయలు దొరికినా అటు ఇటు చూసి జేబులో పెట్టుకుంటున్న సందర్భాలెన్నో. అదే బంగారం దొరికితే ఇక చెప్పేదేముంది.. పండగే పండగ. ఇలాంటి ప్రస్తుత కాలంలోనూ ఎక్కడో అక్కడ కొందరు తమకు దొరికిన వస్తువులను, డబ్బుల ను పోలీసులకు అప్పజెప్పి బాధితులకు అందేలా చూస్తున్నారు. సంగారెడ్డి మధురనగర్‌కు చెందిన భూపాల్‌రెడ్డి కూడా అలాగే తనకు దొరికి బం గారు ఆభరణాలను పోలీస్‌స్టేషన్‌కు అప్పగించి అందరి మన్ననలు పొందారు. పూర్తి వివరాల్లోకి వెళ్తే..

భూపాల్‌రెడ్డి పెద్దాపూర్ నుంచి సంగారెడ్డికి బైక్‌పై వస్తుండగా మల్కాపూర్ చౌరస్తా వద్ద కర్చీఫ్ మూట పడి ఉండడంతో కనిపించింది. అనుమానంతో తెరిచి చూడగా.. అందులో బంగారం వెండి ఆభరణాలు ఉన్నాయి. దాంతో వెంటనే 100కు డయల్ ఫోన్ చేశాడు. కొండాపూర్ పోలీస్ స్టేషన్‌కు చెందిన చెందిన కానిస్టేబుల్ నగేష్ చౌరస్తా వద్ద రాగానే బంగారం, వెండి, ఆభరణాలు వారికి అందజేశారు. దాంతో నిజాయితీ చాటు కున్న భూపాల్ రెడ్డిని పలువురు అభినందించారు. పోగొట్టు కున్నబాధితులు కొండాపూర్ పోలీస్‌స్టేషన్‌ను సంప్రదించాలని సూచించారు.

మాజీ కౌన్సిలర్‌కు ఘనంగా ఆత్మీయ సన్మానం



నవతెలంగాణ-అమీన్‌పూర్

అమీన్పూర్ మున్సిపాల్టీ 13వ వార్డు పరిధిలోని బసవేశ్వర ఎన్ క్లేవ్ కాలనీ గణేష్ మండపంలో తాజా మాజీ కౌన్సిలర్ లావణ్య శశిధర్ రెడ్డి దంపతులకు ఆదివారం ఆత్మీయ సన్మానం ఘనంగా జరిగింది. బసవేశ్వర కాలనీ వాసులు అందరూ వారికి స్వాగతం పలికారు. అనంతరం శాలువాలతో సత్కారం, గజమాలతో వారిని సత్కరించుకొని అభిమానాన్ని చాటుకున్నారు. ఆత్మీయ సభలో కాలని కమిటీ సభ్యులు రామాంజనేయ రెడ్డి, ప్రశాంత్ తదితరులు తమ ప్రసంగాల్లో తాజా మాజీ కౌన్సిలర్ లావణ్య శశిధర్ రెడ్డి కాలనీకి చేసిన అభివృద్ధి పనుల గురించి ప్రస్తావించారు. ఒకప్పుడు కాలనీలో రోడ్లు, డ్రెయినేజీ, మంచి నీటి సదుపాయం సరిగా వుండేవి కావని.. ఈ సదుపాయాల కల్పన కేవలం వీరి ద్వారానే సాధ్యమయిందన్నారు. పటాన్‌చెరు నియోజ కవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి కాటా శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో అమీనుపూర్ మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు శశిధర్ రెడ్డి, తాజా మాజీ కౌన్సిలర్ జి.లావణ్య మరిన్ని ఉన్నత పదవులు పొందాలని కోరుకుంటున్నట్టు తెలిపారు. కాగా అభివృద్ధి పనులను ఒక్కొక్కటిగా పూర్తి చేసి, తమ పదవీ కాలంలో వంద శాతం పనులు పూర్తి చేశామని తాజా మాజీ కౌన్సిలర్ లావణ్య శశిధర్ రెడ్డి దంపతులు తమ ప్రసంగంలో తెలిపారు. అభివృద్ధి పనులను గుర్తు పెట్టుకొని ఈ ఆత్మీయ సన్మానం ఏర్పాటు చేసినందుకు కాలనీ వాసులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీరంగూడ శివాలయం కమిటీ సభ్యుడు లక్ష్మీకాంత్ రావు, ఎస్.ఎల్.ఎన్.హెూమ్స్ కమిటీ అధ్యక్షుడు రామచంద్రారెడ్డి, ఈశ్వర్ రెడ్డి, కృష్ణా యాదవ్, చుక్కారెడ్డి, సృజన లక్ష్మీ కాలని,సభ్యుడు ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

సీఎంపై అనుచిత వ్యాఖ్యలు చేసిన వారిపై చర్యలు తీసుకోవాలి

నవతెలంగాణ-పటాన్‌చెరు



ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పైన సామాజిక మాధ్యమాల్లో అనుచిత వ్యాఖ్యలతో పోస్టులు పెడుతున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కాంగ్రెస్ పార్టీ పట్టణాధ్యక్షులు, ఐఎన్టియూసీ జిల్లా అధ్యక్షులు కొల్కూరి నరసింహారెడ్డి అన్నారు. మాధ్యమాల్లో పోస్టులు పెడుతున్న వారిపై చర్యలు తీసుకోవాలంటూ ఆదివారం పట్టణ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సీఐ వినాయక్‌రెడ్డికి ఫిర్యాదు చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్‌కు వ్యతిరేకంగా బీఆర్ఎస్ కు అనుకూలంగా పోస్టులు పెడుతున్నారని.. దీన్ని బట్టి ఇది నడిపిస్తుంది బీఆర్ఎస్ అనే అనుమానం వ్యక్తం అవుతుందన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి వారి కుటుంబ సభ్యుల పైన తీవ్ర పదజాలంతో దూషిస్తూ రోజువారీ సామాజిక మాధ్యమాల్లో నిసిగ్గుగా పోస్టులు పెడుతూ.. ముఖ్యంగా కాంగ్రెస్ పార్టీ, ప్రభుత్వం పైన తీవ్ర పదజాలంతో దూషించడమే కాకుండా రాష్ట గవర్నర్ బడ్జెట్ ప్రసంగాన్ని సైతం విమర్శించడం సిగ్గుచేటు అన్నారు. బీసీ బిడ్డ తెలంగాణ రాష్ట్ర పీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ పైన కూడా దుషణల తో పోస్టులు పెట్టడం సోనియా గాంధీ, ప్రియాంక గాంధీలను సైతం వదలకుండా చెడు వ్యాఖ్యలతో పోస్టులు పెట్టడం తీవ్ర ఆందోళనకు గురిచేస్తుందన్నారు. సంబంధిత అధికారులు ఇలాంటి వ్యాఖ్యలు చేస్తున్న వారిని గుర్తించి కఠిన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ సంజీవ రెడ్డి మాజీ పీసీసీ కార్యదర్శి మతీన్, మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ అతిక్, నాయకులు సుధాకర్, శ్రీనివాస్, అక్షితు, రాజు తదితరులు పాల్గొన్నారు.

40వ రోజుకు చేరిన నిరవధిక సమ్మెలు



నవతెలంగాణ-గుమ్మడిదల

మండల పరిధిలోని నల్లవల్లి పంచాయతీ పరిసర ప్రాంతాల్లో ఏర్పాటు చేస్తున్న డంపింగ్‌యార్డ్‌ను నిరసిస్తూ చేపట్టిన నిరవధిక సమ్మెలు ఆదివారం నాటికి 40 రోజులకు చేరింది. కాగా ఇన్ని రోజుల నుంచి సమ్మె చేస్తున్నా రాష్ట్ర ప్రభుత్వం పట్టించుకోవడం లేదని ఆయా గ్రామాల ప్రజలు, రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. కాగా పోరాటానికి సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సంపూర్ణ మద్దతు ప్రకటించింది. ఈ సందర్భంగా పార్టీ జిల్లా కార్యదర్శి జయరాజు మా ట్లాడుతూ... పోరాటాల ద్వారానే సమస్య పరిష్కారం అవు తుందన్నారు. పోరాటం చేస్తే పోయేదేమీ లేదు.. బానిస సంకెళ్లు తప్ప అన్నారు. ఎక్కడా తగ్గకుండా పోరాటాలు చేయాలని.. పార్టీ ఎల్లవేళలా అండగా ఉంటుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం రాంకీ సంస్థ మాటలను నమ్ముకుని.. ఈ ప్రాంత రైతుల మనోభావాలను పట్టించుకోవడం లేదన్నారు. రానున్న రోజుల్లో ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు.

జీవనోపాధి కరువై భార్యభర్తలు ఆత్మహత్య

నవతెలంగాణ-తొగుట





జీవనోపాధి కరువై ఆర్థిక ఇబ్బందులతో భార్యా భర్తలు పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్న సంఘటన మండలంలోని ఎల్లారెడ్డిపేట గ్రామంలో చోటుచేసుకుంది. ఆదివారం గ్రామస్తులు తెలిపిన కథనం ప్రకారం గ్రామానికి చెందిన కెమ సారం నాగరాజు (35) రోజు కూలిగా జీవనం కొన సాగిస్తున్నాడు. ఈ క్రమంలో గత కొద్ది రోజుల నుంచి జీవనోపాధి కరువై ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నాడు. ఆదివారం మధ్యాహ్నం నాగరాజు భార్య భాగ్య (32) పురుగుల మందు తాగి ఆత్మహత్యాయత్నం చేసింది. చుట్టుపక్కల వారు గమనించి చికిత్స నిమిత్తం సిద్దిపేట ఆస్పత్రికి తరలిస్తున్న క్రమంలో మార్గమధ్యలో ఆమె మృతి చెందింది. భార్య మృతి చెందిన విషయం తెలుసుకున్న భర్త నాగరాజు బయటకు వెళ్లొస్తానంటు సిద్ది పేటలో ఓ ప్రైవేట్ ఆస్పత్రి సమీపంలో చెట్ల మధ్యన పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్నాడు. నాగరాజుకు గతంలో వివాహమైన భార్య అనారోగ్యంతో 6 సంవత్సరాల క్రితం మృతి చెందింది. అనంతరం భాగ్యను రెండవ వివాహం చేసుకున్నాడు. గతంలో మొదటి భార్య, ఇప్పుడు రెండవ భార్య మృతి చెందడంతో మన స్థాపానికి గురైన నాగరాజు సైతం ఆత్మహత్య చేసుకున్నాడు. మొదటి భార్యకు జన్మించిన ఇద్దరు పిల్లలు మీనాక్షి (9), మహేష్ (7), రెండో భార్యకు జన్మించిన లక్కీ (5), శ్రావణ్ (4) అనాథలు అయ్యారు. తల్లిదండ్రులు లేని నలుగురు పిల్లలు అనాథలు అవడంతో పిల్లలు ఎలా జీవిస్తారని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
సంగారెడ్డి
సోమవారం | 17 మార్చి 2025 | www.navatelangana.com

గృహప్రవేశ, వివాహ వేడుకల్లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే

నవతెలంగాణ-కల్హేర్



కల్హేర్ మండలంలోని మాసాన్‌పల్లి గ్రామ తాజా మాజీ ఉపసర్పంచ్ రాము జోషి నూతన గృహప్రవేశ కార్యక్రమం ఆదివారం జరిగింది. ఈ వేడుకకు నారాయణఖేడ్ మాజీ శాసనసభ్యులు మహారెడ్డి భూపాల్‌రెడ్డి హాజరై పూజా కార్యక్రమంలో పాల్గొని రమేష్ జోషి కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం అదే గ్రామానికి చెందిన భద్రగౌడ్ కూతురు వివాహ కార్యక్రమానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమాలలో మాజీ జెడ్పీటీసీ నరసింహారెడ్డి, పార్టీ మండలాధ్యక్షులు రామ్ సింగ్, మాజీ ఆత్మ చైర్మెన్ దిలీప్ కుమార్, మాజీ వైస్ ఎంపీపీ నారాయణరెడ్డి, మాజీ మండల అధ్యక్షులు నారాయణరావు, మాజీ సర్పంచ్ కృష్ణ గౌడ్, నాయకులు ప్రశాంత్ సాగర్, పోచయ్య, సాయి గొండ, బాలయ్య, దామోదర్ రెడ్డి, భూమేష్, నారాయణ రెడ్డి, రాజేశ్వర్ గౌడ్, నరసింహ రెడ్డి, దత్తు రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఆర్కే ఫౌండేషన్ ఆధ్వర్యంలో విద్యార్థులకు ఎగ్జామ్ కిట్లు

నవతెలంగాణ-రామచంద్రాపురం



తెల్లాపూర్ మున్సిపాల్టీ పరిధిలోని వెలిమెల గ్రామంలో ఆర్కే ఫౌండేషన్ చైర్మన్ రాజ్‌కుమార్ సౌజన్యంతో పదో తరగతి విద్యార్థులందరికీ పెన్సిల్, పెన్ లు, ప్యాడ్ కిట్లను అందించారు. పరీక్షలు మంచిగా రాయాలని శుభాకాంక్షలు తెలిపారు. అంతేకాకుండా పదో తరగతిలో మంచి మార్కులు తెచ్చుకొని పాఠశాల ఫస్ట్ వచ్చిన వారికి లాప్టాప్‌ను బహుమతిగా ఆర్కే ఫౌండేషన్ తరపున అందిస్తానని చైర్మెన్ రాజ్‌కుమార్ విద్యార్థులకు ప్రోత్సాహాన్ని అందించారు. మంచిగా చదువుకునే పేద విద్యార్థుల కోసం ఆర్కే ఫౌండేషన్ ఎల్లప్పుడు చేయూతను అందిస్తుందని, విద్యార్థులు మంచిగా చదువుకొని ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని దానికి అవసరమయ్యే వసతులు కల్పించేందుకు ఆర్కే ఫౌండేషన్ ఎల్లప్పుడూ ముందుంటుందని ఈ సందర్భంగా చైర్మన్ రాజకుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్కే ఫౌండేషన్ సభ్యులు, పాఠశాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.



వివాహ వేడుకలో పాల్గొన్న చంద్రశేఖర్ రెడ్డి

నవతెలంగాణ-మనూర్

నాగలిగిద్దా మండలం కారసగుత్తి గ్రామానికి చెందిన హన్మారెడ్డి కుమారుడి వివాహం ఆదివారం ఘనంగా జరిగింది. ఈ వివాహా వేడుకలో డీసీసీ ప్రధాన కార్యదర్శి పి.చంద్రశేఖర్‌రెడ్డి పాల్గొని.. నూతన వధూవరులను ఆశీర్వదించారు. అనంతరం శిఖరఖానా గ్రామానికి చెందిన సోంనాథ్ నూతన టిఫిన్ సెంటర్‌ను చంద్రశేఖర్‌రెడ్డి ప్రారం భించారు. సోంనాథ్‌కు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు అంజిరెడ్డి, ఈశ్వారప్ప, నర్సప్ప, నారాయణ జాదవ్, శ్రీకాంత్ స్వామి తదితరులు పాల్గొన్నారు.

రూ.20లక్షలతో సీసీరోడ్డు పనులు ప్రారంభం



నవతెలంగాణ-జోగిపేట

మండల పరిధిలోని అల్మాయిపేట గ్రామంలో రూ.20 లక్షలతో సీసీ రోడ్డు పనులు ప్రారంభించినట్టు గ్రామ మాజీ సర్పంచ్ వెంకట్ రెడ్డి, గ్రామ శాఖ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రాయిని అనిల్ కుమార్ తెలిపారు. గ్రామంలోని బీసీ, ఎస్సీ కాలనీ ల్లో ఆదివారం సీసీరోడ్డు పనులకు కొబ్బరి కాయ కొట్టి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడు తూ.. కాంగ్రెస్ ప్రభుత్వం గ్రామాల అభివృద్ధికి కృషి చేస్తుందన్నారు. రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ నిధులు మంజూరు చేయడంతో గ్రామంలో పనులు చేపడుతున్నామన్నారు. గ్రామంలోని సమస్యలను కాంగ్రెస్ ప్రభుత్వం పరిష్కరిస్తుందని వారు తెలిపారు. పేద ప్రజల సంక్షేమమే కాంగ్రెస్ ధ్యేయ మన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ నాయకులు దుర్గాప్రసాద్, నర్సింలు, యేసయ్య, రాజారావు, శ్రీను, రాజు, ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

అక్రమంగా ఎర్రరాయిని తరలిస్తున్న ట్రాక్టర్లు పట్టివేత

నవతెలంగాణ-న్యాల్‌కల్



ఎర్రరాయిని అక్రమంగా తరలి స్తున్న రెండు ట్రాక్టర్లను పట్టుకుని సీజ్ చేసినట్టు హద్నూర్ ఎస్ఐ రాజశేఖర్ తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని గణేష్‌పూర్ గ్రామ చౌరస్తా దగ్గర ఎస్సై సిబ్బందితో ఆదివారం వాహన తనిఖీ చేపట్టారు. ఈ క్రమంలో ఎర్రరాయిని తరలి స్తున్న రెండు ట్రాక్టర్లను పట్టుకున్నారు. వారి వద్ద సరైన ధృవ పత్రాలు లేకపోవ డంతో.. అక్రమంగా ఎర్రరాయిని తరలిస్తున్నందుకు సీజ్ చేశారు. తదుపరి చర్యల నిమిత్తం తహసిల్దార్ భూపాల్‌కు అప్పగించారు. కాగా వారికి జరిమా నా నిమిత్తం జిల్లా మైనింగ్ అధికారులకు నివేదిక పంపించామని తహసిల్దార్ తెలిపారు.

నూతన కురుమ సంఘం భవనం ప్రారంభం



నవతెలంగాణ-పుల్కల్

గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో పెద్దారెడ్డిపేటకు మంజూరు చేసిన కురుమ సంఘం భవనాన్ని కురుమ సంఘం గ్రామాధ్యక్షుడు పెద్దగొర్ల బీంప్ప ఆదివారం ప్రారంభించారు. ముందుగా గ్రామ శివారులో గల బీరప్ప అలయానికి వెళ్లి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం నూతన భవనాన్ని కురుమ కులస్తులతో కలిసి ప్రారంభించారు. ఈ కార్యక్ర మంలో అందోల్ నియోజకవర్గం, పుల్కల్ మండల కురుమ సంఘం అధ్యక్షులు బాయికాడి భూమయ్య, పడమటి రమేష్, ఆత్మ కమిటీ మాజీ చైర్మెన్ యాదగిరి రెడ్డి తదితరులు పాల్గొన్నారు

ఆలయ దుకాణాల లీజుకు వేలం పాట

నవతెలంగాణ-సదాశివపేట

సదాశివపేట పట్టణంలోని లోపలి కోట హనుమాన్ ఆలయానికి సంబంధించిన నాలుగు దుకాణ సముదాయాలను లీజ్‌కు ఇచ్చుటకు ఈనెల 24న మధ్యాహ్నం 12.30 గంటలకు బహిరంగం వేలం వేయనున్నట్టు ఎండోమెంట్ ఆఫీసర్ శివరుద్రప్ప తెలిపారు. ఆసక్తి గల వారు రూ.50వేలు డిపాజిట్ చెల్లించి వేలం పాటలో పాల్గొనాలన్నారు.



కోడూరులో కొనసాగుతున్న బీరప్ప ఉత్సవాలు

నవతెలంగాణ-పుల్కల్

మండల పరిధిలోని కోడూరు గ్రామంలో బీరప్ప కామరతి ఉత్సవాలు అంగరంగ వైభవంగా కొనసాగుతు న్నాయి. ఈనెల 6న ప్రారంభమైన ఉత్సవాలు 21వ తేదీ వరకు జరగను న్నాయి. అందులో భాగంగా ఆదివారం రోజున బియ్యం సుంక్కించుట, లగ్నం, బోనాలు ఊరేగింపు నిర్వహించారు. బీర ప్ప ఉత్సవాల్లో రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సి.దామోదర్ రాజనర్సింహ ఆశీస్సులతో కీర్తిశేషులు రామలింగు పోచయ్య జ్ఞాపకార్థం ఆయన తనయుడు రామలింగు బాలయ్య ఆధ్వర్యంలో సహస్ర ఆసుపత్రి సౌజన్యంతో ఉచిత వైద్య ఆరోగ్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు



భ్రమరాంబ మల్లికార్జున స్వామి కళ్యాణోత్సంలోకాట సుధారాణి శ్రీనివాస్ గౌడ్

నవతెలంగాణ- గుమ్మడిదల

మండలంలోని అన్నారం గ్రామంలో ఆదివారం ఘనంగా జరిగిన భ్రమరాంబ మల్లికార్జున స్వామి కళ్యాణోత్సవంలో జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు కాట సుధారాణి శ్రీనివాస్ గౌడ్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సం దర్భంగా ఆమె మాట్లాడుతూ.. శ్రీ మల్లికార్జున స్వామి బ్రహ్మోత్సవాల్లో స్వామిని దర్శించుకోవడం సంతోషంగా ఉందన్నారు. ఆలయ బ్రహ్మోత్సవాల్లో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా చూసుకోవాలని ఆలయ నిర్వాహ కులకు సూచనలు, సలహాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ కాంగ్రెస్ మండలాధ్యక్షులు పూట నర్సింగరావు, బొంతపల్లి వీరభద్రస్వామి, ఆలయ కమిటీ చైర్మెన్ మద్ది ప్రతాపరెడ్డి, కాంగ్రెస్ మండల మాజీ అధ్యక్షుడు మద్ది వీరారెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు దాసరి శ్రీకాంత్ రెడ్డి సీనియర్ కాంగ్రెస్ నాయకులు బిండెల సురేందర్ రెడ్డి, ఎం నరేందర్ రెడ్డి, మల్లేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

బెట్టింగ్స్‌కు అలవాటు పడొద్దు





- బెట్టింగ్‌లకు పాల్పడినా, ఆన్‌లైన్ గేమింగ్స్ ఆడినా.. ప్రోత్సాహించినా చట్టరిత్యా కఠిన చర్యలు తప్పవు
- ఎస్పీ పరితోష్ పంకజ్ హెచ్చరిక
- ఆన్‌లైన్ బెట్టింగ్, గేమింగ్ యాప్స్‌లను ప్రమోట్ వారి సమాచారం అందించాలని పిలుపు

నవతెలంగాణ-సంగారెడ్డి

యువత, విద్యార్థులు అక్రమ బెట్టింగ్ యాప్స్, గేమింగ్ యాప్‌లకు అలవాటు పడొద్దని జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ సూచించారు. ఈ యాప్‌ల ద్వారా సైబర్ మోసగాళ్ళు పన్నిన ఉచ్చులో పడి, డబ్బులు కోల్పోయి అప్పులపాలై, ప్రాణాల మీదకు తెచ్చుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. బెట్టింగ్‌లకు పాల్పడినా, ఆన్‌లైన్ గేమింగ్ యాప్‌లలో గేమ్స్ ఆడినా.. ప్రోత్సాహించినా వారిపై చట్టరిత్య కఠిన చర్యలు తప్పవనిహెచ్చరించారు. తక్కువ సమయంలో ఎక్కువ డబ్బులు సంపాదించ వచ్చున్న భ్రమలో యు వత, విద్యార్థులు అక్రమ బెట్టింగ్ యాప్స్, గేమింగ్ యాప్స్ లకు బానిసలుగా మరి, అప్పులపాలపై ప్రాణాలకు మీదకు తెచ్చు కుంటున్నారన్నారు. ముఖ్యంగా సోషల్ మీడియా ఇన్‌ఫ్లూఎన్సర్లు సోషల్ మీడియాలో వాటిని ప్రోత్సహించడం వల్ల యువత వాటిపై ఆసక్తి చూపుతున్నారన్నారు. ఆన్లైన్ బెట్టింగ్/ గేమ్స్ కట్టడికి జిల్లా పోలీస్ శాఖ ఆధునిక సాంకేతికతను వినియోగించుకొని ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయడం జరిగిందని, అక్రమ బెట్టింగ్ యాప్స్‌లలో బెట్టింగ్‌లకు పాల్పడినా, ఆన్‌లైన్ గేమింగ్ యాప్‌లలో గేమ్స్ ఆడినా, ప్రోత్సాహించిన కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. రాష్ట్ర వ్యాప్తంగా అక్రమ బెట్టింగ్ యాప్స్ ప్రమోట్ చేసే ఇన్‌ఫ్లూఎన్సర్లపై కేసులు నమోదు చేస్తున్నట్టు చెప్పారు. ఆన్‌లైన్ బెట్టింగ్, గేమింగ్ యాప్‌ల నిర్వాహకులు సూచనల మేరకే ఆపరేట్ చేయబడతాయని, బెట్టింగ్‌యాప్‌లలో డబ్బులు పెట్టుబడిగా పెట్టి ప్రాణాల మీదకు తెచ్చుకోవద్ద న్నారు. ఆన్‌లైన్ గేమింగ్ మాటున ప్రమాదకర మాల్‌వేర్ ఉందని, ఫేక్ లింక్స్‌తో వ్యక్తి గత సమాచారం, అకౌంట్ వివ రాలు సైబర్ నేరగాళ్ల చేతిలోకి వెళ్ళే అవకాశం ఉందన్నారు. గేమింగ్ యాప్‌ల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించా రు. ఈ అక్రమ బెట్టింగ్ యాప్‌లను సోషల్ మీడియా వేదికగా ఎవరిపైనా ప్రచారం చేస్తే ఉపేక్షించేది లేదని, ప్రజలు అప్రమత్తంగా ఉండి, ఇటువంటి కార్యకలాపాలు జరుగుతున్నట్లు గుర్తిస్తే వెంటనే 100 డైల్ లేదా మీ సమీప పోలీసు స్టేషన్‌లో సమాచారం అందించాలన్నారు.సమాచారం అందించిన వారి వివరాలను గోప్యంగా ఉంచుతామన్నారు.

అసెంబ్లీ హుందాతనాన్ని దిగజారుస్తున్న అధికార పార్టీ

నవతెలంగాణ-జహీరాబాద్



సస్పెన్షన్లతో అసెంబ్లీ హుందాతనాన్ని అధికార పార్టీ నాయకులు దిగజారుస్తున్నారని బీఆర్ఎస్ జిల్లా యువ నాయకులు, జెకె కన్‌స్ట్రక్షన్ కంపెనీ చైర్మెన్ బొమ్మ దిశెట్టి పాటిల్ అన్నారు. ఈ సందర్భంగా ఆదివారం ఆయన మాట్లాడు తూ.. ప్రస్తుత అధికార పార్టీ నాయకులు స్పీకర్‌ను అడ్డం పెట్టుకొని ప్రశ్నించే గొంతులను నొక్కుతున్నదన్నారు. గతంలోఎవరైనా సభ్యులు మాట్లాడే విధానంలో తప్పులు దొర్లితే వాటిని సవరించి సమావేశాలను కొనసాగించిన ఘన చరిత్ర తెలంగాణ అసెంబ్లీకి ఉందన్నారు. ఆ విధా నాన్ని వమ్ము చేయొద్దన్నారు. మాజీ మంత్రి, ప్రస్తుత శాసన సభ్యులు జగదీశ్‌రెడ్డి సౌమ్యుడు అని.. నిరాడంబరంగా సేవలు చేస్తూ ప్రజల మన్ననలు పొందాడన్నారు. అలాంటి నాయకుడు ప్రజా సమస్యలను అసెంబ్లీలో లేవనెత్తినందుకు ఆయనపై సస్పెన్షన్ వేటు వేయడం సరికాదన్నారు. తక్షణమే ఆ సస్పెన్షన్‌ను విరమించుకోవాలన్నారు.

ఆస్తి పన్ను వసూళ్లకు స్పెషల్ డ్రైవ్

నవతెలంగాణ-ఐడీఏబొల్లారం



కమిషనర్ మధుసూదన్ రెడ్డి ఆధ్వర్యంలో బొల్లారం మున్సిపాల్టీలో ఆస్తిపన్ను వసూలు స్పెషల్ డ్రైవ్‌ను ఆదివారం నిర్వహించారు. ఆస్తి పన్ను బకాయిలు చెల్లించనందున, పలుసార్లు నోటీసులు జారీ చేసి సంప్రదించినప్పటికీ నిర్లక్ష్యంగా వ్యవహరించినందుకు బాలాజీ శక్తి సూపర్ మార్కెట్‌ను సీజ్ చేశారు. సదరు మార్కెట్ యజమాని వెంట నే స్పందించి రూ.42,000 ఆస్తి పన్ను చెల్లించడంతో.. తాళాలు తొలగించారు. ఇప్పటివరకు మొత్తం ప్రాపర్టీ టాక్స్ డిమాండ్ రూ.16.25 కోట్లకు.. వసూళ్లు అయిన ప్రాపర్టీ టాక్స్ రూ.11.90 కోట్లు, చెల్లించాల్సి ఉన్న ప్రాపర్టీ టాక్స్ రూ. కోట్లు వసూళ్లు అయిన ప్రాపర్టీ టాక్స్ పర్సంటేజ్ 73. 26 శాతం. రూ.8.10 లక్షలు హ్యాండ్ మిషన్ల ద్వారా వసూ లు చేయగా రూ.4.29 లక్షలు చెక్కుల రూపంలో స్థానిక మాజీ వార్డు కౌన్సిలర్ వేణు పాల్ రెడ్డి స్వచ్ఛందంగా ముం దుకు వచ్చి ఆస్తి పన్ను చెల్లించారు. మొత్తం రూ.12.39 లక్షలు ఆస్తి పన్ను వసూలు చేయడం జరిగిందని కమిషనర్ తెలిపారు. ఈ నెలాఖరులో సర్వర్ బిజీగా ఉండే అవకాశం ఉన్నందున బకాయిదారులందరు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి 23 తారీఖు లోపల ఆస్తి పన్నులు చెల్లించాలన్నారు. కార్యక్రమంలో రెవెన్యూ ఆఫీసర్ టీ. నర్సింహులు, 14 ప్రత్యేక బృందాలుగా వార్డు ఆఫీసర్లు, బిల్ కలెక్టర్లు, కంప్యూ టర్ ఆపరేటర్లు, వాటర్‌మెన్లు, పారిశుద్ధ్య సిబ్బంది పాల్గొన్నారు.

విద్యార్థి దశ నుంచే క్రమశిక్షణ అలవర్చుకోవాలి

నవతెలంగాణ-ఐడీఏబొల్లారం



విద్యార్థి దశ నుంచే క్రమశిక్షణ అలవర్చుకోవాలని బొల్లారం మున్సిపల్ మాజీ కౌన్సిలర్ వి.చంద్రారెడ్డి అన్నారు. స్థానిక మల్లన్న బస్తీలోని శ్రీ వాగ్దేవి హైస్కూల్లో కరస్పాండెంట్ ఉదయ్ భాస్కర్ రెడ్డి ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన వార్షికోత్సవ వేడుకల్లో మాజీ కౌన్సిలర్ వి.చంద్రారెడ్డి, మున్సిపల్ నాయకులు ముఖ్య అతిథులుగా పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేశారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో చంద్రారెడ్డి మాట్లాడుతూ.. విద్యార్థి దశ నుంచి మంచి సుగుణాలను, క్రమశిక్షణను అలవర్చుకోవాలని సూచించారు. చదువుకు పేదరికం అడ్డు కాకూడదని పేర్కొన్నారు. లక్ష్యాలను నిర్దేశించుకుని వాటికోసం నిరంతరం కృషి చేయాలన్నారు. ఉత్తమ విద్యాభ్యాసాన్ని అందిస్తున్న యాజమాన్యాన్ని అభినందించారు. ఈ సందర్భంగా యాజమాన్యం మాజీ కౌన్సిలర్ చంద్రారెడ్డిని, మున్సిపల్ నాయకులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ నాయకులు మహేందర్ రెడ్డి, కె.ఆనంధ్ రెడ్డి, రాష్ట్ర కార్మిక నాయకులు వి.వరప్రసాద్ రెడ్డి, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ అనిల్ రెడ్డి, ఆయా పాఠశాలల కరస్పాండెంట్లు హరికృష్ణ రెడ్డి, సింహాచలం, ప్రభు, స్థానిక నాయకులు రవికుమార్, శేఖర్, విద్యార్థులు పాల్గొన్నారు.

జగదీశ్వర్‌రెడ్డి దిష్టిబొమ్మ దహనం

నవతెలంగాణ-సంగారెడ్డి

శాసనసభలో దళిత స్పీకర్ గడ్డం ప్రసాద్‌ని బీఆర్ఎస్ ఎమ్మెల్యే జగదీశ్వర్‌రెడ్డి అవమానపరిచారని.. అందుకు నిరసనగా బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, జగదీశ్వర్‌రెడ్డి దిష్టిబొమ్మను సంగారెడ్డి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కొత్త బస్టాండ్ వద్ద ఆదివారం దహనం చేశారు. ఈ సందర్భంగా ఉమ్మడి మెదక్ జిల్లా గ్రంథాలయ మాజీ చైర్మెన్, టీపీసీసీ కార్యదర్శి తూపాజి అనంత కిషన్ మాట్లాడుతూ.. బీఆర్ ఎస్ దళిత వ్యతిరేక పార్టీ అన్నారు. దళితుడు స్పీకర్‌గా ఉండడం ఆ పార్టీ కి ఇష్టం లేదన్నారు. అందుకే అలాంటి వ్యాఖ్యలు చేస్తున్నా రన్నా రు. మరోసారి ఇలాంటి అనుచిత వ్యాఖ్యలు చేయొద్దని హితవు పలికారు. ఈ కార్యక్రమంలో సీడీసీ చైర్మెన్ రామ్ రెడ్డి,మార్కెట్ కమిటీ చైర్మన్ రామ చందర్ నాయక్, బ్లాక్ కాంగ్రెస్ అద్యేక్షులు రఘు గౌడ్, ఆత్మ కమిటీ చైర్మన్ ప్రభు, మండల అధ్యక్షులు మోతిలాల్ నాయ క్, సిద్దన్న, బుచ్చి రాములు, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు జార్జ్ తదితరులు పాల్గొన్నారు.

అమీన్‌పూర్ : అమీన్‌పూర్ మున్సిపాల్టీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జి.శశిధర్ రెడ్డి నేతృత్వంలో బీరంగూడ శివాలయం చౌరస్తాలో ఎమ్మెల్యే జగదీశ్వర్ రెడ్డి దిష్టిబొమ్మను కాంగ్రెస్ నాయకులు దహనం చేశారు. దళిత స్పీకర్ మీద అనుచిత వ్యాఖ్యలు చేసిన జగదీశ్వర్ రెడ్డి వెంటనే బహి రంగ క్షమాపణ చెప్పాలని నాయకులు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అమీనుపూర్ కాంగ్రెస్ మున్సిపల్ ప్రెసిడెంట్ శశిధర్ రెడ్డి, ఉపాధ్యక్షుడు మన్నె రవీందర్, బీరంగూడ భ్రమరాంబికా టెంపుల్ చైర్మన్ సుధాకర్, మాజీ ఎంపీటీసీ దేవదానం, మాజీ కౌన్సిలర్ మున్న, రమేష్ యాదవ్, సతీష్, మల్లేష్, ఈశ్వర్‌రెడ్డి, గోపాల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నారాయణఖేడ్‌రూరల్ : శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ పట్ల బీఆర్ఎస్ ఎమ్మెల్యే జగదీశ్వర్ రెడ్డి చేసిన వ్యాఖ్యలను ఖండిస్తూ డీసీసీ ప్రధాన కార్యదర్శి పట్లోళ్ల చంద్రశేఖర్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ శ్రేణులు పెద్ద ఎత్తున నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్‌పై మాజీ మంత్రి జగదీశ్వర్ రెడ్డి ఏకవచనంతో మాట్లాడి సభ మర్యాదలను మంటగలిపార న్నారు. ఇలాంటి వ్యాఖ్యలు సరికా వన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ సెల్ నాయకులు ఎస్‌టి సి నాయకులు దళిత నాయకులు, యూత్ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

ఐడీఏబొల్లారం : దళిత స్పీకర్‌పై మాజీ మంత్రి జగదీశ్‌రెడ్డి అనుచిత వ్యాఖ్యలు చేశారని.. అందుకు నిరసనగాబొల్లారం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పుల్లగూర్ల జైపాల్‌రెడ్డి ఆధ్వర్యంలో జగదీశ్వర్‌రెడ్డి దిష్టిబొమ్మ దహనం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ చంద్రారెడ్డి, మాజీ కౌన్సిలర్ చంద్రయ్య, మాజీ కౌన్సిలర్ గోపాలమ్మ, శంకర, శీను, చంద్రారెడ్డి, రమేష్ రెడ్డి, నర్సింహారాజు, శ్రీధర్ రెడ్డి, సుదర్శన్ రెడ్డి, రాజు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

మనూర్ : స్పీకర్‌పై అనుచిత వాఖ్యలు చేశాడని మాజీ మంత్రి, ఎమ్మెల్యే జగదీష్‌రెడ్డి దిష్టి బొమ్మను స్థానిక కాంగ్రెస్ నాయకులు దగ్ధం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లా డుతూ.. అసెంబ్లీ స్పీకర్ స్థానంలో దళిత వ్యక్తి ఉండడంతో.. బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు ఏకవచన పదం వాడుతున్నారని.. ఇది వారి అహంకారమే అని విమర్శించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచులు దిగంబర్‌రెడ్డి, బ్రహ్మా నంద రెడ్డి, రాజు, మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు ఆకాశ్‌రావు, నాయకులు రాఘవ చారి, సుభాష్ పాటిల్, జగదీష్‌రెడ్డి, సంగన్న తదితరులు పాల్గొన్నారు.

జిన్నారం : జిన్నారంలో జగదీశ్వర్ రెడ్డి దిష్టిబొమ్మను కాంగ్రెస్ శ్రేణులు దహనం చేశారు. ఈ కార్యక్రమంలో జిన్నారం బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు సోలార్‌పల్లి దాసరి శ్రీకాంత్ రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొడకంచి వడ్డే కృష్ణ, మండల పరిషత్ మాజీ ఉపాధ్యక్షులు రమేష్, పార్టీ మండల ఉపాధ్యక్షులు కలాలి రాజు గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

సదాశివపేట : సదాశివపేట మండల పట్టణ, కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నుంచి ర్యాలీగా బయలుదేరి బసవేశ్వర చౌక్ మఠం మీదుగా వెళ్లి.. బస్‌స్టాప్ వద్ద బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, జగదీష్ రెడ్డిల దిష్టిబొమ్మలను దహనం చేశారు. అనుచిత వ్యాఖ్యలు చేస్తే ఊరుకునేది లేదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీడీసీ చైర్మెన్ రామ్ రెడ్డి, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు మునిపల్లి సత్యనారాయణ, మండల అధ్యక్షుడు చాట్ల సిద్దన్న, మాజీ కౌన్సిలర్లు, ఆత్మ కమిటీ డైరెక్టర్లు, మాజీ సర్పంచులు, ఎంపీటీసీలు తదితరులు పాల్గొన్నారు.

కొండాపూర్ : మాజీ మంత్రులు కేటీఆర్, జగదీష్ రెడ్డి తీరుపై అసహనం వ్యక్తం చేస్తూ.. బీఆర్ఎస్ నాయకుల దిష్టి బొమ్మలను కాంగ్రెస్ నాయకులు దహనం చేశారు.










పార్టీ సంగారెడ్డి నియోజకవర్గ ఆత్మ కమిటీ చైర్మెన్ వై.ప్రభు, సదాశివపేట మార్కెట్ కమిటీ చైర్మెన్ సడాకుల కుమార్, కాంగ్రెస్ నాయ కులు పాల్గొని మాట్లాడుతూ.. స్పీకర్‌పై జగదీశ్‌రెడ్డి వ్యాఖ్య లను సమర్థిస్తున్న కేటీఆర్, హరీశ్‌రావులు సైతం దళితుల పట్ల చిన్నచూపు చూస్తు న్నారని ఆరోపించారు.

ఎల్ఆర్ఎస్‌ను సద్వినియోగం చేసుకోవాలి

నవతెలంగాణ-అమీన్‌పూర్



ఎల్ఆర్ఎస్ దరఖాస్తుదారులకు ఈనెల 31 వరకు రాష్ట్ర ప్రభుత్వం కల్పించిన 25 శాతం రాయితీ అవకాశాన్ని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని డిప్యూటీ తహసిల్దార్ హరిచంద్ర ప్రసాద్ కోరారు. ఇప్పటికే అమీన్పూర్ మున్సిపాల్టీ, మండల పరిధిలోని ప్రజలకు, బిల్డర్లతో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి 25శాతం రాయితీతో కూడిన ఎల్ఆర్ఎస్ డబ్బులు చెల్లించేలా అవగాహన కల్పించామన్నారు. స్థానిక మున్సిపల్ కమిషనర్ జ్యోతి రెడ్డి ఆధ్వర్యంలో బ్యానర్లు, గోడపత్రికలు, అడ్వర్టైజ్మెంట్ బోర్డులు ఏర్పాటు చేస్తూ ప్రజలకు అవగాహన కల్పిస్తున్నామన్నారు. మున్సిపల్, రెవెన్యూ సిబ్బంది ఎప్పటికప్పుడు ఫోన్‌లు చేస్తూ ఎల్ఆర్ఎస్ చెల్లించే విధంగా ప్రతిరోజు అవగాహన కల్పిస్తున్నారన్నారు. ఇంకా ఏమైనా సందేహాలు ఉంటే అమీన్‌పూర్ తహసీల్దార్ కార్యాలయంలో సిబ్బంది అందుబాటులో ఉంటూ వారికి సూచనలు సలహాలు ఇస్తారన్నారు. మరిన్ని వివరాలకు అమీన్‌పూర్ మున్సిపల్ కార్యాలయం, అమీన్‌పూర్ మండల తహసీల్దార్ కార్యాలయంలో ఏర్పాటుచేసిన ప్రత్యేక కౌంటర్లలో సంప్రదించాలన్నారు.

కారు డ్రైవర్స్ యూనియన్ ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందు

నవతెలంగాణ-సదాశివపేట



సదాశివపేట పట్టణంలో కారు డ్రైవర్స్ యూనియన్ ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందును శనివారం రాత్రి ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ.. పవిత్ర రంజాన్ మాసం సందర్భంగా ముస్లిం సోదరులకు అందరికీ ఇఫ్తార్ విందు ఏర్పాటు చేయడం శుభ పరిణామమన్నారు. భారతదేశంలో మన రాజ్యాంగం ప్రకారం ప్రజలందరూ కలిసిమెలిసి ఉండాలని.. మతసామ రస్యాన్ని పాటించాలన్నారు. కాగా కారు డ్రైవర్స్ యూనియన్ ఏర్పాటు చేసుకొని వారి సమస్యల కోసం యూనియన్ ఆధ్వర్యంలో పోరాటాలు నిర్వహిస్తున్నట్టు చెప్పారు. రాబోయే కాలంలో యూనియన్ ఆధ్వర్యంలో ఇంకా అనేక రకాల సేవా కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. కారు డ్రైవర్స్ యూనియన్ అధ్యక్షులు ఎండి నజీర్ మాట్లాడుతూ.. ప్రతీయేడు లాగే ఈసారి కూడా తమ యూనియన్ ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందు ఏర్పాటు చేసినట్టు చెప్పారు. ఈ కార్యక్రమంలో డ్రైవర్ యూని యన్ జనరల్ సెక్రెటరీ ఎండి ఇబ్రహీం, ఉపాధ్యక్షులు అబ్దుల్ ఖదీర్, కారు డ్రైవర్స్ యూనియన్ నాయకులు శివ, సంతోష్ కుమార్, ఖలీల్ పటేల్, మహబూబ్ అలీ, సత్తార్ బై, తాజు,లయక్, వెంకన్న, నర్సింలు, తదితరులున్నారు.

IN THE COURT OF EXCISE JUDICIAL FIRST CLASS MAGISTRATE AT SANGAREDDY
O.S.No. 881 OF 2024

Between:
Yalala. Anjappa and Another .....Plaintiffs
AND
The Commissioner, Municipal Office Sadashivpet (vill & mdl),Sangareddy Dist. ....Defendant.

NOTICE

To,
All Concerned,

Whereas the suit filed for legal heirs of the diseasedYalalaAshok and his wife YalalaSuvarna. If anybody is interested in the above matter they appear before the above Court on 20.03.2025 at 10:30 AM., either in person or through an Advocate, failing which the matter will be decided as per law

//BY ORDER OF THE COURT//
G. Vijaya Shankar Reddy,
Advocates,
Sangareddy District

IN THE COURT OF THE HON'BLE PRINCIPAL JUNIOR CIVIL JUDGE SANGAREDDY DIST. AT SANGAREDDY
O.S.No. 997 OF 2022

BETWEEN:
Varudu Suresh Babu ..... Plaintiff
AND
Botla Vijay Kumar & Others .....Defendants.

TO,
G.Narsing Rao S/o Narayana, age : Major, R/o Khajipally village, Jinnaram mandal, Sangareddy District – D-5.

You are hereby requested kindly take notice that the plaintiff filed suit for declaration of title and consequential relief of injunction in respect of the suit schedule property i.e., Sy.No. 180/2/1/2, Ext: 1-20 guntas, situated at Khajipally village, Jinnaram mandal, Sangareddy dist, bounded by East: Vinootna Labs, West: Road, North: part of Sy.No.180/2, South: Road, you are the defendant No. 5 in the above case, the case is coming for your appearance and written statement and the case is posted on dt: 21.03.2025

Therefore your are hereby informed to appear in the above case on dt: 21.03.2025 at about 10:30 AM either in person or through an advocate, failing which the matter will be adjudicated on the available record on merits.

(BY ORDER OF THE COURT)
K.A.SRINIWAS
ADVOCATE
NARSAPUR, MEDAK DIST

IN THE COURT OF THE HON'BLE PRINCIPAL JUNIOR CIVIL JUDGE SANGAREDDY DIST. AT SANGAREDDY
I.A.No. 330 OF 2025
IN
O.S.No. 997 OF 2022

BETWEEN:
Varudu Suresh Babu Petitioner/ Plaintiff
AND
Botla Vijay Kumar & Others Respondents/Defendants.

TO,
G.Narsing Rao S/o Narayana, age : Major, R/o Khajipally village, Jinnaram mandal, Sangareddy District – R-5.

You are hereby requested kindly take notice that the petitioner/plaintiff filed suit for declaration of title and consequential relief of injunction in respect of the suit schedule property i.e., Sy.No. 180/2/1/2, Ext: 1-20 guntas, situated at Khajipally village, Jinnaram mandal, Sangareddy dist, bounded by East: Vinootna Labs, West: Road, North: part of Sy.No.180/2, South: Road, you are the respondent/defendant No. 5 in the above case, the case is coming for your appearance and written statement and the case is posted on dt: 21.03.2025

Therefore your are hereby informed to appear in the above case on dt: 21.03.2025 at about 10:30 AM either in person or through an advocate, failing which the matter will be adjudicated on the available record on merits.

(BY ORDER OF THE COURT)
K.A.SRINIWAS
ADVOCATE
NARSAPUR, MEDAK DIST

IN THE COURT OF THE HON'BLE PRINCIPAL JUNIOR CIVIL JUDGE SANGAREDDY DIST. AT SANGAREDDY
I.A.No. 331 OF 2025
IN
O.S.No. 997 OF 2022

BETWEEN:
Varudu Suresh Babu Petitioner/ Plaintiff
AND
Botla Vijay Kumar & Others Respondents/Defendants.

TO,
G.Narsing Rao S/o Narayana, age : Major, R/o Khajipally village, Jinnaram mandal, Sangareddy District – R-5.

You are hereby requested kindly take notice that the petitioner/plaintiff filed suit for declaration of title and consequential relief of injunction in respect of the suit schedule property i.e., Sy.No. 180/2/1/2, Ext: 1-20 guntas, situated at Khajipally village, Jinnaram mandal, Sangareddy dist, bounded by East: Vinootna Labs, West: Road, North: part of Sy.No.180/2, South: Road, you are the respondent/defendant No. 5 in the above case, the case is coming for your appearance and written statement and the case is posted on dt: 21.03.2025

Therefore your are hereby informed to appear in the above case on dt: 21.03.2025 at about 10:30 AM either in person or through an advocate, failing which the matter will be adjudicated on the available record on merits.

(BY ORDER OF THE COURT)
K.A.SRINIWAS
ADVOCATE
NARSAPUR, MEDAK DIST

సింగూరు నీరు విడుదల పట్ల రైతుల హర్షం

నవతెలంగాణ-హవేలీ ఘనపూర్



సింగూరు ప్రాజెక్టు నుంచి హవేలీ ఘనపూర్ మండలం పోచమ్మ రాల్ గ్రామ చివర ఆయకట్టు వరకు సింగూరు నీరు విడుదల కావడంతో ఆదివారం రైతులు హర్ష వ్యక్తం చేశారు. మండలంలోని ఎంఎస్ కెనాల్ ద్వారా ముత్తాయి కోట, ఫరీద్ పూర్, కూచన్ పల్లి, జక్కన్న పేట్, పోచమ్మ రాల్ వరకు కాలువ ద్వారా పంటలు పండుతాయి. గత కొన్ని రోజులుగా నీరు రాక రైతులు ఇబ్బందులు పడ్డారు. సింగూర్ నుంచి నీటిని వదలడంతో పోచంరాల్ చివరి ఆయకట్టుకు నీరు అందడంతో రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

నేషనల్ హైవేపై లైట్లు వేసేది ఎప్పుడు?

నవతెలంగాణ-నిజాంపేట



మండల కేంద్రంలో నేషనల్ హైవే రోడ్డు అథారిటీ వారు రోడ్డు డివైడర్ వెంబడి స్తంభాలు వేసి దాదాపు రెండు నెలలు అవుతున్నప్పటికీ నేటికీ లైట్లు వేయక పోవడమేంటని మండల ప్రజలు వాపోతున్నారు. రోడ్డు వెంబడి లైట్లు లేకపోవడంతో మండల ప్రజలు అనేక ఇబ్బందులకు గురవుతున్నారు. హైవే రోడ్డు అధికారులు వెంటనే స్పందించి లైట్లు వేసేలా తగు చర్యలు చేపట్టాలని మండల ప్రజలు కోరుతున్నారు.

జోర్దార్ సంతోష్ వివాహానికి హాజరైన మాజీ జెడ్పీటీసీ



నవతెలంగాణ-నిజాంపేట

మండల పరిధిలోని రాంపూర్ గ్రామంలో హెచ్ఎంటీవీ చానల్లో పనిచేస్తున్న జోర్దార్ సంతోష్ వివాహానికి మెదక్ అసెంబ్లీ నియోజకవర్గ బీజేపీ ఇన్చార్జి, మండల మాజీ జెడ్పీటీసీ పంజా విజయ్ కుమార్ హాజరై వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు తీగల శ్రీనివాస్ గౌడ్, బీజేవైఎం మండల అధ్యక్షులు ప్రవీణ్, కరుణాకర్, ప్రవీన్, జిపి స్వామి, తదితరులు పాల్గొన్నారు.

చికిత్స పొందుతూ వృద్ధురాలు మృతి

నవతెలంగాణ-పాపన్నపేట



మెట్లపై నుంచి జారి పడి చికిత్స పొందుతున్న ఓ వృద్ధురాలు మృతి చెందిన సంఘటన మండల పరిధిలోని పొడ్చన్ పల్లిలో చోటు చేసుకుంది. ఎస్సై శ్రీనివాస్ గౌడ్ కథనం మేరకు గ్రామానికి చెందిన జాల కిసనమ్మ (66) ఈ నెల 12న సాయంత్రం ఆమె ఇంట్లోకి వెళ్తుండగా మెట్లపై నీరు ఉండడంతో కాలు జారి కింద పడింది. దీంతో తల వెనక భాగంలో బలమైన గాయమైంది. వెంటనే కుటుంబీకులు చికిత్స నిమిత్తం మెదక్ జిల్లా ఆస్పత్రికి తరలించారు. అక్కడి నుంచి ఓ ప్రైవేటు ఆస్పత్రికి, మరుసటి రోజు గాంధీ ఆస్పత్రికి తరలించారు. చికిత్స పొందుతూ కిసనమ్మ శనివారం మృతి చెందింది. మృతురాలి కొడుకు ఏసులు ఫిర్యాదు మేరకు ఆదివారం కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

వధువుకు పుస్తె మట్టెలు అందజేత



నవతెలంగాణ-నిజాంపేట

మండల పరిధిలోని కె.వెంకటాపూర్ గ్రామంలో కుదుదుల హంస బి.గణేష్‌ల ద్వితీయ పుత్రిక వర్షిని వివాహానికి లీలా గ్రూప్ చైర్మెన్ డాక్టర్ మోహన్ నాయక్ పుస్తె మట్టెలు అందజేశారు. ఈ కార్యక్రమంలో రమావత్ రాజు, మలావత్ బాబు, ముత్యాల మధుసూదన్ రెడ్డి, ముత్యాల ప్రవీణ్ కుమార్ రెడ్డి, పేరుక శేఖర్, పేరుక సత్యనారాయణ, చేన్నమైన అశోక్, కాసా మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

3 ఫేస్ విద్యుత్ సరఫరా పునరుద్ధరణ



నవతెలంగాణ-నార్సింగి

విద్యుత్ సబ్ స్టేషన్‌లో శుక్రవారం ఫెయిల్ అయిన 8 ఎమ్‌వీఏ పవర్ ట్రాన్స్‌ఫార్మర్‌ను యుద్ధ ప్రాతిపదికను మార్చడం జరిగిందని విద్యుత్ సబ్ స్టేషన్ ఏఈసీహెచ్ స్వామి తెలిపారు. ఆదివారం మధ్యాహ్నం 1 గం..లకు విద్యుత్ సరఫరాను పునరుద్ధరించడం జరిగిందన్నారు. 3 ఫేస్ విద్యుత్ పునరుద్ధరణను సవాలుగా తీసుకొని రికార్డు టైం లో పూర్తి చేసి విద్యుత్ సరఫరాను సక్రమం చేశామన్నారు. సబ్ స్టేషన్ పరిదిలోని రైతులు, వినియోగదారులు ఆందోళన చెందవద్దన్నారు. ఒక్క రోజు సరఫరాలో కలిగిన ఆటంకంలో సహకరించిన రైతులకు, వినియోగదారులకు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు. విద్యుత్ సరఫరా పునరుద్ధరణ పనులను ఏడీఈ ఆడెయ్య, ఎమ్ఆర్టీ డీఈ సోమేశ్వర, ఎమ్ఆర్టీ ఏడీఈ సుధాకర్, ఎమ్ఆర్టీ ఏఈ రవీందర్, టీఆర్ఈఏఈ వెంకటేశ్వర్లు గత రెండు రోజులుగా సబ్ స్టేషన్‌లోనే ఉంటూ పర్యవేక్షించారని ఏఈ స్వామి తెలిపారు.

మాసాయిపేటలో ఉచిత వైద్య శిబిరం

సుమారు 400 మందికి ఉచిత వైద్య సేవలు

నవతెలంగాణ-వెల్దుర్తి



మాసాయి పేట మండల కేంద్రంలో ఆదివారం సీసీ షరాఫ్ మెమోరియల్ హాస్పిటల్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ వివిధ రకాల రోగాలు కలిగిన 400 మందికి ఉచిత వైద్య సేవలు అందించి నట్లు తెలిపారు. మాసాయిపేటలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించడం నిరుపేద కుటుంబాలకు ఎంతో ఊరటనిచ్చిందన్నారు. సామాన్య వ్యాధులు, కీళ్లకు సంబంధించిన వ్యాధులకు నిపుణులైన వైద్యులచే వైద్య సేవలు అందించడం ఎంతో సంతోషకరమన్నారు. ఇలాంటి ఉచిత వైద్య శిబిరాలను మళ్లీ నిర్వహించాలని కోరారు. ఉచితంగా మందులు పంపిణీ చేయడం పట్ల నిరుపేద ప్రజలు సంతోషం వ్యక్తం చేశారన్నారు. ఈ వైద్య శిబిరంలో మాజీ ఎంపిటిసి సిద్ధమస్ గౌడ్, మాజీ సర్పంచి నాగరాజు, గ్రామస్తులు పాల్గొన్నారు.

19న నార్సింగి తైబజారు వేలం

నవతెలంగాణ-నార్సింగి



మండల కేంద్రంలో ఈ నెల19వ తేదిన బుధవారం ఉదయం 10 గంటలకు గ్రామపంచాయతీ కార్యాలయంలో గ్రామ ప్రత్యేక అధికారి, ఎంపిడిఓ ఆనంద్ ఆధ్వర్యంలో తై బజార్ వేలం పాట నిర్వహిస్తున్నట్లు పంచాయితీ కార్యదర్శి నాగ భూషణం తెలిపారు. ఆర్థిక సంవత్సరం 2025-26కు తై బజార్ మార్కెట్‌కు సంబంధించి నిర్వహించే వేలం పాటలో ఆసక్తి గల గుత్తేదారులు, గ్రామ ప్రజలు పాల్గొనాలని కోరారు.

రామాయంపేటలో కాంగ్రెస్ నాయకుల నిరసన

నవతెలంగాణ-రామాయంపేట





అసెంబ్లీలో స్పీకర్ గడ్డం ప్రసాద్ పై మాజీ మంత్రి జగదీశ్ రెడ్డి అనుచిత వ్యాఖ్యలు చేశారని నిరసిస్తూ కాంగ్రెస్ పార్టీ నాయకులు రామాయంపేట పట్టణంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. టీపీసీసీ కార్యదర్శి చౌదరి సుప్రభాత రావు నేతృత్వంలో మెదక్ రోడ్డు నుంచి బస్టాండ్ వరకు మాజీమంత్రి జగదీష్ రెడ్డి, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌ల దిష్టిబొమ్మలతో ర్యాలీ నిర్వహించి దిష్టిబొమ్మలను దహనం చేశారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ ఒక దళిత స్పీకర్‌పై కుల దురహంకారంతో అనుచిత వ్యాఖ్యలు చేశారని వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజలు ఛీ కొట్టినా బీఆర్ఎస్ నాయకుల దురహంకారం మాత్రం తగ్గలేదని వారు ఎద్దేవా చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు రమేష్ రెడ్డి, సరాఫ్ యాదగిరి, దేమే, పోచమ్మల అశ్విని శ్రీనివాస్, చిలుక గంగాధర్, సుంకోజి దామోదర్, మరుకు యాదగిరి, కంభంపాటి విప్లవ్ కుమార్ తో పాటు పలువురు పాల్గొన్నారు.

మద్యం సేవించి వాహనాలు నడిపితే కఠిన చర్యలు

- ఎస్సై సత్యనారాయణ

నవతెలంగాణ-హవేలీ ఘనపూర్



వాహనదారులు మద్యం సేవించి వాహనాన్ని నడిపితే కఠిన చర్యలు తప్పవని హవేలీ ఘనపూర్ ఎస్సై సత్యనారాయణ తెలిపారు. మండల పరిధిలోని మెదక్, బోధన్ ప్రధాన రహదారి నాగపూర్ గేట్ సమీపంలో ఆదివారం వాహన తనిఖీలు చేసి వాహనదారుల కాగితాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, ట్రాఫిక్ నియమాలను పాటించాలని పరిమితికి మించి వాహనాలు ప్రయాణించవద్దని వాహనదారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది జయానంద్, వినయ్, వరప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

అసెంబ్లీ స్పీకర్‌ను అవమానించడం సిగ్గుచేటు















నవతెలంగాణ-శివ్వంపేట

రాష్ట్ర శాసనసభలో స్పీకర్ పదవిలో ఉన్న దళిత ఎమ్మెల్యే గడ్డం ప్రసాద్ కుమార్‌ను నిండు శాసనసభలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మాజీ మంత్రి జగదీష్ రెడ్డి అవమానించడం సిగ్గుచేటని డీసీసీ అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్, కాంగ్రెస్ పార్టీ నర్సాపూర్ ఇంచార్జి ఆవుల రాజిరెడ్డి అన్నారు. టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ ఆదేశాలతో మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పులిమామిడి నవీన్ గుప్త ఆధ్వర్యంలో ఆదివారం మండల కేంద్రమైన శివ్వంపేటలో తూప్రాన్, నర్సాపూర్ ప్రధాన రహదారిపై కేటీఆర్, జగదీష్ రెడ్డి దిష్టి బొమ్మలను దహనం చేసి నిరసన వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ పార్టీకి కేటీఆర్, జగదీష్ రెడ్డిలకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ సందర్భంగా డీసీసీ అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్ మాట్లాడుతూ దొర అహంకారంతో దళిత నాయకున్ని అవమానించడం దుర్మార్గమని ఆయన మండిపడ్డారు. రాజి రెడ్డి మాట్లాడుతూ అధికారం కోల్పోయి బీఆర్ఎస్ నాయకులు విచక్షణ కోల్పోయి వ్యవహరించడం అసెంబ్లీ స్పీకర్‌ను కించపరిచే విధంగా మాట్లాడడం బాధాకరమని, బేషరతుగా స్పీకర్ ప్రసాద్ కుమార్‌కు వెంటనే క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పిఏసీఎస్ చైర్మెన్ వెంకట్రాంరెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు బాసంపల్లి శ్రీనివాస్ గౌడ్, మంతూరి రమేష్ గౌడ్, వారాల గణేష్, షేక్ అలీ, ఇసారపు రాజు గౌడ్,గుండ నాగరాజు, వివిధ గ్రామాల నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

నవతెలంగాణ-పాపన్నపేట

తెలంగాణ శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ పట్ల అసెంబ్లీలో బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే జగదీశ్వర్ రెడ్డి చేసిన అనుచిత వ్యాఖ్యలను నిరసిస్తూ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గోవిందు నాయక్ ఆధ్వర్యంలో పాపన్నపేట చౌరస్తా వద్ద జగదీశ్వర్ రెడ్డి దిష్టిబొమ్మ దహనం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి మల్లప్ప, కొత్తపల్లి సొసైటీ చైర్మన్ త్యార్ల రమేష్ గుప్త, మెదక్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు హఫీజ్ మోల్ సాబ్, నాయకులు నరేందర్ గౌడ్, ప్రవీణ్ గౌడ్, మూశెట్టి కిష్టయ్య, పార్టీ ముఖ్య నాయకులు తదితరులు ఉన్నారు.

నవతెలంగాణ-నిజాంపేట

అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ పై అనుచిత వ్యాఖ్యలు చేసిన బీఆర్ఎస్ పార్టీ నేతలు జగదీశ్వర్, కేటీఆర్, మాటలకు నిరసిస్తూ మండల కేంద్రంలో కొత్త బస్టాప్ వద్ద మండల కాంగ్రెస్ నాయకుల ఆధ్వర్యంలో జగదీష్ రెడ్డి, కేటీఆర్‌ల దిష్టి బొమ్మలను దహనం చేశారు. జగదీష్ రెడ్డి డౌన్ డౌన్, కేటీఆర్ డౌన్ డౌన్, హరీష్ రావు డౌన్ డౌన్ అంటూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ స్పీకర్ గడ్డం ప్రసాద్‌ను ఏక వచనంతో పిలిచి ఆయన హుందాతనాన్ని తగ్గించి మాట్లాడడం సరికాదన్నారు. అధికారం కోల్పోయి మతిస్థి మితంలో బీఆర్ఎస్ నాయకులు కాంగ్రెస్ నాయక ులను విమర్శించడం సరికాదన్నారు. ఈ కార్యక్రమంలో పంజా మహేందర్, వెల్దుర్తి వెంకటేష్ గౌడ్, నసీరుద్దీన్, అమర సేన రెడ్డి, సత్యనారాయణ రెడ్డి, ముత్యం రెడ్డి, రవీం దర్ రెడ్డి, మోహన్ రెడ్డి, మాజీ ఎంపీపీ దేశెట్టి సిద్ధ రాములు, లింగం గౌడ్, ఆకుల బాలయ్య, , ఆలయ కమిటీ డైరెక్టర్లు తుమ్మల రమేష్, రాజిరెడ్డి, భాజ రమేష్, కాకి రాజయ్యలు, నీల కనకరాజు, లచ్చియ రామచందర్, రమావత్ వినోదు, శ్రీనివాస్, లక్ష్మణ్ గౌడ్, సూర రాములు, మసూద్ అలీ, తాడెం వెంకటి, రాజేందర్ గౌడ్, సామల మహేష్, భూపతి రెడ్డి, నాగరాజు, శ్రీశైలం, బోయిని చంద్రం, లచ్చిరెడ్డి, మడవత్ రాజు, తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-హవేలీ ఘనపూర్

తెలంగాణ శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్‌పై మాజీ మంత్రి జగదీశ్వర్ రెడ్డి చేసిన అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మాజీ మంత్రి దిష్టిబొమ్మను ఆదివారం దహనం చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ స్పీకర్ పట్ల మాజీ మంత్రి జగదీశ్వర్ రెడ్డి అసభ్యకరంగా మాట్లాడడం సిగ్గుచేటని, స్పీకర్‌కు బేషరతుగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు లక్ష్మారెడ్డి, మహేందర్ రెడ్డి, శ్రీకాంత్, చిట్యాల శ్రీనివాస్, మొండి పద్మారావు, పోశెట్టి, లెంక రాజు, మహేష్, రాజు, తదితరులు ఉన్నారు.

నవతెలంగా-వెల్దుర్తి

మండలంలోని కాంగ్రెస్ జిల్లా నాయకుడు నరేందర్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు మహేష్ రెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ సుధాకర్ గౌడ్‌లతో కలిసి ఆదివారం మండల కేంద్రంలో అంబేద్కర్ చౌరస్తా వద్ద బీఆర్ఎస్ ఎమ్మెల్యే జగదీశ్వర్ రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేశారు. బీఆర్ఎస్ పార్టీకి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్‌పై చేసిన అవమానకర వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించారు. కాంగ్రెస్ పార్టీ ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం ఎప్పటికీ పోరాడుతుందని ప్రజాప్రతినిధుల గౌరవాన్ని కాపాడడానికి ఈ నిరసన కొనసాగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో నరసింహారెడ్డి, ఆంజనేయులు గౌడ్, దుర్గా గౌడ్ , శ్రీశైలం జగ్గ శంకరయ్య, మరి కొంతమంది ఉన్నారు.

నవతెలంగాణ- నర్సాపూర్

అసెంబ్లీలో అసెంబ్లీ స్పీకర్‌ను బీఆర్ఎస్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి జగదీశ్వర్ రెడ్డి అవమానపరిచే విధంగా మాట్లాడినందుకు నిరసనగా ఆదివారం నర్సాపూర్ పట్టణంలోని బస్టాండ్ వద్ద బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మాజీ మంత్రి జగదీశ్వర్ రెడ్డిల దిష్టిబొమ్మలను కాంగ్రెస్ పార్టీ నాయకులు దహనం చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్ మాట్లాడుతూ శాసనసభ స్పీకర్ శివకుమార్ దళితుడు అయినందువల్లే మాజీ మంత్రి జగదీశ్వర్ రెడ్డి అవమానపరిచే విధంగా మాట్లాడడం సరైనది కాదన్నారు. బేషరతుగా జగదీశ్వర్ రెడ్డి స్పీకర్‌కు బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నియోజకవర్గ పార్టీ ఇంచార్జి ఆవుల రాజిరెడ్డి, నాయకులు శ్రీనివాస్ గుప్తా, లలిత, కుమ్మరి నాగేష్, నరేందర్ రెడ్డి, హబీబ్ ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-నార్సింగి

అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్‌పై మాజీ మంత్రి జగదీశ్వర్ రెడ్డి వ్యాఖ్యలకు నిరసనగా కాంగ్రెస్ పార్టీ మండల నాయకుల ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. మండల పరిధిలోని జాతీయ రహదారి 44 పై మాజీ సిఎం కేసీఆర్, జగదీశ్వర్ రెడ్డిల దిష్టి బొమ్మలను దహనం చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ బీఆర్ఎస్ నాయకులు ఇకనైనా తమ పద్ధతిని మార్చుకోవాలని, లేకపోతే ఎక్కడికక్కడ నిలదీస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ఎస్సి సెల్ అధ్యక్షులు గోవర్ధన్, మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ యెన్నం రాజేందర్ రెడ్డి, పార్టీ మండల నాయకుడు అంచనూరి రాజేష్, మండల ఫిషర్మెన్ అధ్యక్షులు సుధాకర్, పార్టీ మండల నాయకులు జహీర్, కృష్ణా గౌడ్, బాలకృష్ణ గౌడ్, నరేందర్ రెడ్డి, రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

స్నేహితురాలికి టెన్త్ బ్యాచ్ విద్యార్థుల సహకారం

నవతెలంగాణ-శివ్వంపేట



తమతో కలిసి చదుకున్న స్నేహితురాలి భర్త మరణించగా ఆమె కుటుంబ ఆర్థిక పరిస్థితిలు బాగాలేవన్న విషయం తెలుసుకున్న చిన్ననాటి మిత్రులు బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం అందించి బాసటగా నిలిచారు. ఇక వివరాలలోకి వెళ్తే.. మండలంలోని చెన్నాపూర్ గ్రామానికి చెందిన మాధవిని గత కొన్నిరోజుల క్రితం తూప్రాన్ మండలం నాగులపల్లికి చెందిన పరుశురాంతో వివాహం జరిపించగా వారికి ఇద్దరు సంతానం. గతంలో రోడ్డు ప్రమాదంలో మాధవి భర్త రెండు కాళ్లు కోల్పోయి ఇంటివద్దనే ఉంటుండగా ఆయన ఇటీవలే మరణించాడు. మాధవి ఇబ్బందులను గమనించిన చిన్ననాటి స్నేహితులు గోమారం జిల్లా పరిషత్ హైస్కూల్ 2005,06 టెన్త్ బ్యాచ్ విద్యార్థులు శ్రీనివాస్, నారాయణ రెడ్డి, ఆంజనేయులు, రాజుగౌడ్, బోల్ల రేణుక, సరిత, పద్మ, నాగరాణి, కృష్ణవేణి, రితూ, సరిత, స్వప్న కలిసి తలాకొంత జమచేసి రూ.43 వేల ఆర్థిక సహాయాన్ని ఆదివారం అందజేసి మాధవికి ఆర్థికంగా కొండంత అండగా నిలిచారు. ఈ సందర్భంగా టెన్త్ బ్యాచ్ బోల్ల రేణుక మాట్లాడుతూ మాధవి భర్త మరణం బాధాకరమని, ఆమె కుటుంబానికి మేమంతా అండగా ఉంటామని, భవిష్యత్‌లో మరింత సహకారం తప్పకుండా అందజేస్తామన్నారు.

చెక్కును అందించిన చిన్ననాటి మిత్రులు

నవతెలంగాణ-శివ్వంపేట



మండలంలోని తాళ్లపల్లి తాండకు చెందిన దనావత్ రాంచంద్రం నాయక్ కుటుంబం గత కొంతకాలంగా ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్న విషయం తెలుసుకున్న చిన్ననాటి స్నేహితులు ఆదివారం ఆర్థిక సహకారం అందించి అండగా నిలిచారు. ఆ కుటుంబానికి రూ.18,700ల చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా గిరిజన ప్రభుత్వ ఉద్యోగుల సమన్వయకర్త భారతి సురేష్ నాయక్ మాట్లాడుతూ ఆర్థికంగా ఆపదలో ఉన్న స్నేహితుని కుటుంబానికి ఆర్థిక సహాయం అందించి అండగా నిలిచిన రాంచంద్రం నాయక్ మిత్ర బృందాన్ని అభినందిస్తున్నామన్నారు. ఇలాంటి మంచి ఆలోచనలతో యువత ఇతరులకు సహాయం అందించాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రావీడెంట్ ఫండ్ కమిషనర్ బాబుల్ నాథ్ నాయక్, ఆర్టీసీ కండక్టర్ తుకారం నాయక్, కృష్ణ, లక్ష్మణ్, సంతోష్, శ్రీనివాస్, బాబురావు, శ్రీనివాస్, మూడ్ రవి కుమార్ నాయక్, తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ సబ్ స్టేషన్‌లో మరమ్మత్తులు చేపట్టాలి

- రైతులను ఆదుకోవాలి
- ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి



నవతెలంగాణ-నార్సింగి

యాసంగిలో వేసిన పంటలు ఎండి పోకుండా అధికారులు ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలని దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి ఆదేశించారు. మండల కేంద్రంలో తాజా మాజీ జెడ్పీటీసీ బాణాపురం కృష్ణా రెడ్డి తో ఆదివారం పర్యటించిన ఎమ్మెల్యే నార్సింగి విద్యుత్ సబ్ స్టేషన్‌ను సందర్శించారు. గత మూడు రోజులుగా 3 ఫేస్ విద్యుత్ సరఫరాలో ఏర్పడుతున్న అంతరాయం గురించి అధికారులను అడిగి తెలుసుకున్నారు. గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు ఎన్నో ట్రాన్స్ఫార్మర్లు అదనంగా అందుబాటులో ఉండేవని, ఈ ప్రభుత్వం వచ్చాక ట్రాన్స్ఫార్మర్లు లేకపోవడం వల్ల అధికారులు ఏమీ చేయలేక పోతున్నారని వాపోయారు. అదనపు ట్రాన్స్ఫార్మర్ లేకపోవడంతో పనిచేయడానికి సిద్ధంగా ఉన్న అధికారులు సైతం ఏమీ చేయలేక పోతున్నామన్నారు. విద్యుత్ సబ్ స్టేషన్‌లో ఏర్పడిన మరమ్మత్తులను వేగంగా పూర్తి చేసి విద్యుత్ సరఫరాలో అంతరాయం లేకుండా చూడాలని ఆదేశించారు. 15 నెలలు అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం కరెంట్ కష్టాలు పట్టించుకోకుండా రైతుల ఆగ్రహానికి గురవుతుందన్నారు. రైతులు విరివిగా పంటలు వేసి కరెంట్‌పై ఆధారపడి ఉండగా భూగర్భ జలాల సైతం తగ్గిపోయాయని వాపోయారు. చేగుంట, నార్సింగి మండలాలకు కరెంటు సరఫరాను సక్రమంగా చేయాలని ఇతర సబ్ స్టేషన్ల నుంచి తీసుకు వచ్చి సరఫరా చేయాలని సూచించారు. అధికారంలో ఉన్నా ప్రతిపక్షంలో ఉన్నా బీఆర్ఎస్ పార్టీ రైతులకు ఎప్పుడు అండగా ఉంటుందని, రైతుల పక్షాన పోరాటం చేస్తుందని పేర్కొన్నారు. మల్లన్న సాగర్ ద్వారా నార్సింగి, చేగుంటకు నీరు అందించేందుకు నిర్మించే కాలువల గురించి ఎప్పుడూ ఒక్క మాట కూడా మాట్లాడలేదన్నారు. ఇరిగేషన్, రెవెన్యూ అధికారులు సైతం పట్టించుకోకుండా ఉన్నారని మండి పడ్డారు. కాల్వల ద్వారా పంట పొలాలకు నీటి కోసం మంత్రి ఉత్తమ కుమార్ రెడ్డిని కలిసి, ఈఎన్సీకి ఉత్తరం ఇచ్చినా నీటి సరఫరా జరగలేదని వాపోయారు. మంత్రి స్వయంగా చెబితేనే పనులు చేస్తామని అధికారులు అనడం దారుణమన్నారు. రెండు రోజులపాటు పంట పొలాలకు నీళ్లు అందకపోతే నాలుగు నెలలుగా పడ్డ కష్టం పూర్తిగా బూడిద పాలవుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. రైతులు వేసిన పంటలు నష్టపోకుండా అధికారులు, ప్రభుత్వం వెంటనే చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. అనంతరం మండల కేంద్రంలో రూ.10 లక్షల నిధులతో నిర్మించే సీసీ రోడ్డు (లింక్) పనులకు శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు మైలారం బాబు, మాజీ వైస్ ఎంపీపీ ఆకుల మల్లేష్ గౌడ్, పార్టీ పట్టణ ప్రధాన కార్యదర్శి భూపతి రాజు, పార్టీ పెద్ద తాండా అధ్యక్షుడు భాషా నాయక్, ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు ఎల్లం శ్రవణ్ కుమార్ నాయకులు గోండా స్వామి, రాజిరెడ్డి, జీవన్ కుమార్, రోమాల రాజు, తో పాటు ట్రాన్స్కో ఏఈ సీహెచ్ స్వామి, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

23 నుంచి ఎల్లమ్మ జాతర ఉత్సవాలు

నవతెలంగాణ-శివ్వంపేట



మండలంలోని కొత్తపేట గ్రామంలో గౌడ సంఘం ఆధ్వర్యంలో గ్రామస్తుల సహకారంతో శాస్త్రుల దేవి పంతులు వైదిక సూచనలతో ఈ నెల 23 నుంచి రెండు రోజుల పాటు శ్రీరేణుక ఎల్లమ్మ జాతర ఉత్సవాలు నిర్వహించనున్నారు. ఎల్లమ్మ ఆలయ 3వ వార్షికోత్సవ వేడుకలను అత్యంత వైభవంగా, భక్తుల కోలాహలంతో బ్రహ్మాండంగా నిర్వహించడం జరుగుతుందని నిర్వాహకులు తెలిపారు. 23న ఆదివారం పోచమ్మ తల్లికి బోనాలు, 24న సోమవారం కాటమయ్యకు బోనం, పుట్టగుమ్మట, లందకు పోవడం, జోగు ఎత్తడం, గంగస్నానం, 25న రేణుక ఎల్లమ్మ కళ్యాణం, పెద్దపటము, నాగవెల్లి అనంతరం అమ్మవారికి బోనాల కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. మూడు రోజుల పాటు జరిగే ఎల్లమ్మ జాతర ఉత్సవాలకు మండలంలోని అమ్మ వారి భక్తులందరు అధిక సంఖ్యలో పాల్గొనాలని నిర్వాహకులు విజ్ఞప్తి చేశారు.

వాసవి క్లబ్‌లో పొట్టి శ్రీరాములు జయంతి వేడుకలు

నవతెలంగాణ-సంగారెడ్డి



అమరజీవి పొట్టి శ్రీ రాములు జయంతి వేడుకలను పట్టణంలోని వాసవి క్లబ్ కార్యాలయంలో నిర్వహించారు. ఈ వేడుకల్లో ఇంటర్నేషనల్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ చందా శ్రీధర్, ఇంటర్నేషనల్ ప్రోగ్రామ్స్ కోఆర్డినేటర్ నామా భాస్కర్, రీజియన్ చైర్ పర్సన్ అల్లంకి విజయ భాస్కర్, జిల్లా ఇంచార్జ్ చిలమకూరి నరేంద్ర, వాసవి యూత్ క్లబ్ అధ్యక్షుడు గుడికందుల రాజు, క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సిద్దిపేట
4
సోమవారం | 17 మార్చి 2025 | www.navatelangana.com

కళాకారులకు వెల్ఫేర్ బోర్డును ఏర్పాటు చేయాలి

నవతెలంగాణ-సిద్దిపేట



కళాకారులకు వెల్ఫేర్ బోర్డును ఏర్పాటు చేయాలని టీకేవీ వ్యవస్థాపకులు కామల్ల ఐలన్న, రాష్ట్ర అధ్యక్షులు మోహన్ బైరాగి అన్నారు. ఆదివారం ప్రెస్ క్లబ్‌లో తెలంగాణ కళాకారుల వేదిక జిల్లా కమిటీ ఆధ్వర్యంలో సమావేశం ఎర్రవల్లి శ్రీనివాస్ అధ్యక్షత జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కళాకారులను రాజకీయ పార్టీలు ఉద్యమ సంస్థలు మోసం చేశాయన్నారు. గత ప్రభుత్వం 500 మందికి ఉద్యోగాలు ఇచ్చి మిగతా సబ్బండ కులాల కళాకారులను రోడ్డున పాలు చేశారనీ, కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి సంవత్సరం దాటుతున్న కళాకారులను పట్టించుకున్న పాపను పోలేదనీ అన్నారు. సంక్షేమ నిధులు 1000 కోట్ల రూపాయల కేటాయించి కళాకారుల అభివృద్ధి బాటలో నడిపించాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో రాష్ట్రవ్యాప్తంగా కళాకారులు కదిలి ఉద్యమాలు చేస్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు వెంకటాచారి, మద్దెల నరసింహులు, జిల్లా నాయకులు దాసు, జాలిగామ గంగాధర్, రేణుక, సుజాత చిరంజీవులు, రాజు, ఎల్లం తదితరులు పాల్గొన్నారు.

పంటలు ఎండిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి

- బీఎస్పీ నియోజకవర్గ ఇన్చార్జ్ రవీందర్ గౌడ్

నవతెలంగాణ-హుస్నాబాద్‌రూరల్



ప్రతి గ్రామంలో సాగునీరు లేక ఎండిన పంటలను వ్యవసాయ, రెవెన్యూ అధికారులతో విచారణ జరిపించి రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని బీఎస్పీ నియోజకవర్గ ఇన్చార్జ్ రవీందర్ గౌడ్ అన్నారు. ఆదివారం హుస్నాబాద్ మండలంలోని జిల్లాల గడ్డ గ్రామంలో బీఎస్పీ నాయకులు ఎండిన పంట పోలాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. భూగర్భ జలాలు తగ్గి బావులు, బోర్లు ఎండిపోయాయన్నారు. రైతులు పూడిక తీసిన వరి పంట, మొక్కజొన్న నిండిపోయే పరిస్థితి నెలకొందన్నారు. ప్రభుత్వం వెంటనే రైతులను ఆదుకోవాలని కోరారు. జిల్లా ప్రధాన కార్యదర్శి ఎలగందుల శంకర్, పార్టీ నియోజకవర్గ అధ్యక్షులు వేల్పుల రాజు, పార్టీ మండల నాయకులు మొగిలిపాక శ్రీనివాస్, నారాయణపురం పోచయ్య స్వరూప, నారాయణపురం వెంకటేష్ పాల్గొన్నారు.

నీటి సమస్యకు పరిష్కారం

నవతెలంగాణ- ములుగు



మండల కేంద్రమైన ములుగు అంబేద్కర్ సర్కిల్ సమీపంలో ఉన్న కాలనీలో కొన్ని రోజులుగా తీవ్ర నీటి సమస్య నెలకొంది. ఈ సమస్యను పరిష్కరిం చేందుకు కాంగ్రెస్ నాయ కులు ముందుకొచ్చారు. గ్రామ ప్రజలకు తాగునీటి కష్టాలు రాకుండా చేయాలనే లక్ష్యంతో కాలనీలో ప్రత్యేకంగా బోరు వేసి మోటర్ బిగించారు. దీంతో కాలనీలో నెలకొన్న తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం లభించింది. దీంతో కాలనీవాసులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా మాజీ కోఆప్షన్ మెంబర్స్ సలీం, మండల కాంగ్రెస్ అధ్యక్షులు తమ్మల శ్రీనివాస్, కేఎస్ఆర్ వ్యవస్థాపక అధ్యక్షులు కడపల నరసింహారెడ్డి, ఇందిరమ్మ కమిటీ సభ్యుడు మహంకాళి సీనియర్ నాయకులు శ్రీనివాస్, స్వదేశ్, హనుమంత రెడ్డి, కాలనీవాసులు తదితరులు ఉన్నారు.

పొట్టి శ్రీరాములు జయంతి వేడుకలు

నవతెలంగాణ-సిద్దిపేట



వాసవి క్లబ్, వాసవి క్లబ్ వనిత, వాసవి క్లబ్ యూత్ వారి సంయుక్త ఆధ్వర్యంలో ప్రత్యేక ఆంధ్ర రాష్ట్ర సాధనకై అమరణ నిరాహార దీక్ష చేసిన మహానుభావులు అమరజీవి పొట్టి శ్రీరాములు జయంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్య క్రమం లో అధ్యక్షులు మురంశెట్టి కుమార్, చిగుళ్ళపల్లి మంజుల, ఎర్రం శివశంకర్, ప్రధాన కార్యదర్శి చిగుళ్ళపల్లి సత్యనారాయణ, కోశాధికారి చిగుళ్లపల్లి ధనలక్ష్మి, గ్రీటింగ్స్ చైర్మెన్ మర్యాల వీరేశం తదితరులు పాల్గొన్నారు.

ఎస్ఆర్‌కే హైస్కూల్లో ఘనంగా నాలుగో వార్షికోత్సవ వేడుకలు

నవతెలంగాణ-సిద్దిపేట



స్థానిక ఎస్ఆర్‌కే హైస్కూల్లో నాలుగో వార్షికోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బిస్మాట్ స్టేట్ జనరల్ సెక్రటరీ జగ్గు మల్లారెడ్డి హాజరై మాట్లాడుతూ.. విద్యార్థులు చిన్ననాటి నుంచి మహాత్ముల అడుగుజాడల్లో పయనించి గొప్పవారుగా ఎదగాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా ఉత్తమ విద్యార్థులకు, ఉత్తమ ఉపాధ్యాయులకు ఘనంగా సన్మానించారు. అనంతరం పాఠశాల కరస్పాండెంట్ వెంకటేశం మాట్లాడుతూ.. నాలుగో వార్షికోత్సవ వేడుకల్లో విద్యార్థులు చేసిన దశావతారాలు సంస్కృతి సంప్రదాయాన్ని తెలియజేస్తారని తెలిపారు. తదుపరి విద్యార్థులు చేసిన నృత్యాలు సభికులను అలరించాయి. టూ టౌన్ సీఐ ఉపేందర్, పాఠశాల ప్రిన్సిపాల్ జోహ్రా పార్విన్, ఉపాధ్యాయులు, విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



నవతెలంగాణ-గజ్వేల్

గజ్వేల్ పట్టణంలోని వివేకానంద రెసిడెన్షి యల్ హై స్కూల్-గజ్వే ల్‌కు చెందిన 2000-2001 బ్యాచ్ పదో తరగతి విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనం నిర్వహించుకున్నారు. మర్కుక్ మండలం పాములపర్తి శివారులోని ఓ ఫాంహౌస్‌లో 24 ఏళ్ల అనంతరం కలుసుకున్న వారు. ఈ సందర్భంగా తమకు విద్యా బుద్ధులు నేర్పించిన భూమయ్య, శ్రీనివాస్, జాన్, చంద్రశేఖర్, శ్రీనివాస్ ఉపాధ్యాయులను శాలువాలతో సత్కరించారు. వారితో తమకు ఉన్న అనుబంధాన్ని, ఆత్మీయతను పంచుకున్నారు. గతంలోని మధుర స్మృతులను గుర్తుచేసుకుంటూ ఆడి పాడారు. విద్యార్థులు, పాల్గొన్నారు.

గ్రామాల అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యం

నవతెలంగాణ-మర్కుక్



గ్రామాల అభివృద్ధే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తుందని గణేష్ పల్లి కాంగ్రెస్ గ్రామాధ్యక్షులు చికోటి రవి అన్నారు.ఆదివారం మండల పరిధిలోని గణేష్ పల్లి గ్రామంలో సీసీ రోడ్డు పనులను ఆయన ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో నాయకులు కాంట్రాక్టరు, గ్రామస్తులు, తదితరులున్నారు.

బ్రహ్మోత్సవాల్లో పాల్గొనాలని ప్రముఖులకు ఆహ్వానం

నవతెలంగాణ-వర్గల్



మండలంలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన నాచారం లక్ష్మి నరసింహ స్వామి వారి బ్రహ్మోత్సవాలను ఈ నెల 19వ తేదీ నుంచి 30 వరకు నిర్వహించనున్నారు. స్వామివారి బ్రహ్మోత్సవాలకు విచేయాలని ప్రముఖులకు దేవాలయ కార్యనిర్వహణ అధికారి విశ్వనాథ్ శర్మ ఆహ్వాన పత్రికను అందజేసి స్వామివారి బ్రహ్మోత్సవాల్లో పాల్గొనాలని కోరారు. ఈ ఆహ్వానంలో భాగంగా మెదక్ ఎంపీ రఘునందన్, ఎమ్మెల్సీ యాదవ రెడ్డి, మాజీ మంత్రి హరీశ్ రావు, సిద్దిపేట డీసీసీ అధ్యక్షులు నర్సారెడ్డి లకు ఆహ్వాన పత్రికను, స్వామివారి జ్ఞాపికను ప్రసాదాన్ని అందజేశారు. వారి కోరికను మన్నించి అందరు సానుకూలంగా స్పందించి బ్రహ్మోత్సవాల్లో పాల్గొననున్నట్లు తెలిపారు.

స్పీకర్‌కు జగదీశ్వర్ రెడ్డి వెంటనే క్షమాపణ చెప్పాలి

- స్పీకర్ గడ్డం ప్రసాద్‌ను బీఆర్ఎస్ ఎమ్మెల్యే జగదీశ్ రెడ్డి ఏకవచనంతో చేసిన వాఖ్యలను పలు మండలాల్లో కాంగ్రెస్ శ్రేణుల ఖండన
- నిరసనగా ఎమ్మెల్యే జగదీశ్ రెడ్డి దిష్టి బొమ్మ దహనం





















నవతెలంగాణ-సిద్దిపేట

స్పీకర్ గడ్డం ప్రసాద్‌ను అవమానపరిచిన బీఆర్ఎస్ ఎమ్మెల్యే జగదీశ్వర్ రెడ్డి వెంటనే క్షమాపణ చెప్పాలని సిద్దిపేట కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు అత్తు ఇమామ్ డిమాండ్ చేశారు. సిద్దిపేటలోని పాత బస్టాండ్ వద్ద పట్టణ కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే జగదీశ్వర్ రెడ్డికి వత్తాసు పలుకుతున్న బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా అత్తు ఇమామ్, టీపీసీసీ సభ్యులు దరిపల్లి చంద్రంలు మాట్లాడుతూ.. 10 ఏండ్లు అధికారంలో ఉన్న బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యేలు కనీసం సభ మర్యాదను పాటించడం లేదని అన్నారు. రౌడీలుగా ఎమ్మెల్యేలు వ్యవహరిస్తున్నారని అన్నారు. బీఆర్ఎస్ పార్టీలో దళిత నాయకులకు ఇచ్చే మర్యాద ఇదేనా అని అన్నారు. మరోసారి కాంగ్రెస్ నాయకులను, కార్యకర్తలపై ఎవరైనా రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేస్తే చూస్తూ ఊరుకునేది లేదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పీసీసీ సభ్యులు గంప మహేందర్, ఆనంద్, లక్ష్మి దాస అంజయ్య పయ్యావుల ఎల్లం, రియాజుద్దీన్, తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-మర్కుక్

దళిత నాయకుల పట్ల, స్పీకర్ గడ్డం ప్రసాద్ పట్ల బీఆర్ఎస్ ఎమ్మెల్యేలైన కేటీఆర్, జగదీశ్వర్ రెడ్డిల వైఖరిని ఖండిస్తూ వారి దిష్టి బొమ్మలను మర్కుక్ మండల కాంగ్రెస్ శాఖ పక్షాన ఆదివారం దహనం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మర్కుక్ మండలాధ్యక్షులు తాండ కనకయ్య గౌడ్, జిల్లా ఉపాధ్యక్షులు మల్లేశం గౌడ్, మండల ఉపాధ్యక్షులి ర్యాకం యాదగిరి, నాయకులు జితేందర్ రెడ్డి, జైపాల్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, కిషోర్, పత్తి నర్సింలు, తదితరులున్నారు.

నవతెలంగాణ-సిద్దిపేట

శాసన సభ స్పీకర్ దళిత బిడ్డ గడ్డం ప్రసాద్‌ని ఈ సభ నీ సొంతం, నీ జాగిరి కాదు అని అహంకారంతో మాట్లాడిన జగదీష్ రెడ్డినీ, అందుకు సహకరించిన కేటీఆర్, హరీశ్‌రావ్‌లను వెంటనే శాసన సభ నుంచి బర్తరఫ్ చేయాలనీ కాంగ్రెస్ మండల అధ్యక్షులు మీసం మహేందర్ యాదవ్ డిమాండ్ చేశారు. పీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, సిద్దిపేట నియోజకవర్గ ఇంచార్జ్ పూజల హరీ కృష్ణ ఆదేశాల మేరకు చిన్నకోడూరు మండల కేంద్రంలో జగదీశ్వర్ రెడ్డి, కేటీఆర్, హరీశ్‌రావ్‌ల దిష్టి బొమ్మలను దగ్ధం చేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ ఉప అధ్యక్షులు సందబోయిన పరశురాం, సెక్రటరీ కొరిమి రాజు, ఎస్సీ సెల్ జిల్లా కన్వీనర్ పొన్నాల రాజేష్, యూత్ కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షులు ఉడుత ప్రశాంత్, ఫిషర్ మెన్ జిల్లా కార్యదర్శి గుండు వెంకట్, యూత్ కాంగ్రెస్ మండల మాజీ వర్కింగ్ ప్రెసిడెంట్ బత్తిని గణేష్, తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-బెజ్జంకి

పదేండ్ల అరాచక పరిపాలనను తిరస్కరించి కాంగ్రెస్ ప్రభుత్వానికి అధికారం కట్టబెట్టేల రాష్ట్ర ప్రజలు బుద్ధిచెప్పినా బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యేలకు సోయస్తాలేదని బ్లాక్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు లింగాల శ్రీనివాస్ ఎద్దేవా చేశారు. ఆదివారం మండల కేంద్రంలో మండలాధ్యక్షుడు ముక్కీస రత్నాకర్ రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఏఎంసీ చైర్మెన్ పులిక్రిష్ణ, మండల కాంగ్రెస్ శ్రేణులు హజరయ్యారు. స్పీకర్ గడ్డం ప్రసాద్‌ను బీఆర్ఎస్ ఎమ్మెల్యే జగదీశ్ రెడ్డి ఏకవచనంతో చేసిన వాఖ్యలను మండల కాంగ్రెస్ శ్రేణులు తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా రత్నాకర్ రెడ్డి మాట్లాడారు. అధికారంలో చేసిన అప్పులు, ఆర్థిక విధ్వంసం, ప్రజాధనం దోపిడీని కప్పిపుచ్చుకునేందుకు ప్రజాస్వామ్య వ్యతిరేక విధానాలను అవలంభిస్తూ శాసనసభలో బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు వ్యవహరిస్తున్నారని అసహనం వ్యక్తం చేశారు. శాసనసభ స్పీకరును ఎమ్మెల్యే జగదీశ్ రెడ్డి ఏకవచనంతో చేసిన వాఖ్య లకు ఆయన శాసనసభ అభ్యర్థిత్వాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు శానగొండ శరత్, రొడ్డ మల్లేశం, కొంకటి రాములు, ఆలయ చైర్మెన్ జెల్లా ప్రభాకర్, ఏఎంసీ డైరెక్టర్ మచ్చ కుమార్, తదితరులు హజరయ్యారు.

నవతెలంగాణ-సిద్దిపేట

అసెంబ్లీలో స్పీకర్ గడ్డం ప్రసాద్‌పై మాజీ మంత్రి జగదీశ్ రెడ్డి చేసిన అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా కాంగ్రెస్ అర్బన్ మండల అధ్యక్షులు బిక్షపతి ఆధ్వర్యంలో పట్టణంలోని బీజేఆర్ చౌరస్తాలో జగదీష్ రెడ్డి దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు దాస అంజయ్య, ముద్దం లక్ష్మీ, సత్యనారాయణ, బోల్లంనవీన్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-కొండపాక

మండలంలోని వెలికట్ట క్రాస్ రోడ్ వద్ద , కుకునూరు పల్లి బస్టాండ్ వద్ద కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, ఎమ్మెల్యే జగదీశ్వర్ రెడ్డిల, దిష్టిబొమ్మలను ఆదివారం దహనం చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షుడు వాసరి లింగారావు మాట్లాడుతూ.. బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు దళితుల పట్ల చిన్న చూపు చూస్తూ స్పీకర్ ను ఏక వచనంతో సంబోధించడాన్ని తీవ్రం గా ఖండిస్తున్నామన్నారు. వెంటనే క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఒక దళిత వ్యక్తి అసెంబ్లీ స్పీకర్ గా ఉండడాన్ని జీర్ణించుకోలేక స్పీకర్ పట్ల అసభ్యంగా అనుచిత వ్యాఖ్యలు చేశారని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో కొండ పాక మండల వర్కింగ్ ప్రెసిడెంట్ కోయడ వెంకటేశం, గజవెల్లి సుదర్శన్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బట్ట పరశురాములు, కోపరేట్ డైరెక్టర్ సురేందర్ రావు ,ఎస్సీ సెల్ అధ్యక్షులు కొమ్ము మల్లికార్జున్, తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-దౌల్తాబాద్

స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్‌పై బీఆర్ఎస్ పార్టీ మాజీ మంత్రులు అనుచిత వ్యాఖ్యలను ఖండిస్తున్నామని కాంగ్రెస్ పార్టీ దౌల్తాబాద్ మండల అధ్యక్షులు పడాల రాములు అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో మాజీ మంత్రులు కేటీఆర్, జగదీశ్వర్ రెడ్డిల దిష్టిబొమ్మలను కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో దగ్ధం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాటాడుతూ.. జగదీశ్వర్ రెడ్డి, కేటీఆర్ నాయకులు దళిత నాయకుల పట్ల అనుచితంగా అమర్యాదగా, అవమానపరిచే విధంగా ప్రవర్తిస్తున్నారని అన్నారు. దళిత స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ పై జగదీశ్ రెడ్డి ఏకవచనంతో మాట్లాడి సభ మర్యాదను మంట కలుపుతున్నారని ఇప్పటికైనా పద్ధతి మార్చుకోవాలని హెచ్చరించారు. కాంగ్రె స్ పార్టీ మండల ఉపాధ్యక్షులు మద్దెల స్వామి, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు బండారు లాలు, నాయకులు తదిత రులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-నంగునూరు

బీఆర్ఎస్ ఎమ్మెల్యే జగదీశ్ రెడ్డిని అసెంబ్లీ నుంచి సస్పెండ్ చేయడం కాకుండా ఆయన శాసన సభ సభ్యత్వాన్ని రద్దు చేయాలని టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి దేవులపల్లి యాదగిరి డిమాండ్ చేశారు. మండల కేంద్రంలో ఆదివారం జగదీష్ రెడ్డి దిష్టి బొమ్మను దగ్ధం చేశారు. అనంతరం మాట్లాడుతూ.. రాజ్యాంగ పదవిలో ఉన్న స్పీకర్‌ను అగౌరవ పరచడం సిగ్గుచేటని, ఆయనకు క్షమాపణ చెప్పాల్సింది పోయి ఆందోళనల పేరిట రోడ్డున పడడం తగదని నిలదీశారు. ముఖ్యంగా దళితులంటే కేసీఆర్ కుటుంబానికి గిట్టదన్నారు, ఇప్పటికైనా బీఆర్ఎస్ పార్టీకి దళితుల పట్ల ఉన్న ప్రేమను ప్రజలు, దళిత సమాజం అర్థం చేసుకోవాలని వివరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు చెలికాని యాదగిరి, అనరాజు నాగరాజు, రాగుల కృష్ణ, కర్రెడ్ల వెంకట్ రెడ్డి, దాసరి కిషన్, పాల్గొన్నారు.

నవతెలంగాణ-రాయపోల్

స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ పై అనుచిత వ్యాఖ్యలు చేసిన జగదీశ్వర్ రెడ్డి, అందుకు వత్తాసు పలుకిన కేటీఆర్ దిష్టిబొమ్మ దగ్ధం చేయడం జరిగిందని యూత్ కాంగ్రెస్ సిద్దిపేట జిల్లా ఉపాధ్యక్షులు సిందం శశికాంత్ అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బీఆర్ఎస్ పార్టీ నాయకులు దళిత నాయకుల పట్ల దళిత ప్రజాప్రతినిధుల పట్ల అనుచితంగా, అమర్యాదగా, అవమానపరిచే విధంగా ప్రవర్తిస్తున్నారు. అసెంబ్లీలో స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ పట్ల మాజీ మంత్రి జగదీశ్వర్ రెడ్డి ఏక వచనంతో మాట్లాడి సభామర్యాదను మంట గలిపారు. దళిత ముఖ్యమంత్రి చేస్తానని మోసం చేశారు. ఇలా అనేక రకాలుగా బీఆర్ఎస్ పార్టీ దళితులను మోసం చేశారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు గొల్లపల్లి కనకయ్య,మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కొంగరి దయాకర్, తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-చిన్నకోడూరు

శాసనసభలో స్పీకర్ గడ్డం ప్రసాద్‌పై ఏకవచన వాఖ్యలు చేసిన బీఆర్ఎస్ ఎమ్మెల్యే జగదీశ్వర్ రెడ్డి అభ్యర్థిత్వాన్ని శాశ్వతంగా రద్దు చేయాలని నియోజకవర్గ యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి అజ్జు యాదవ్ ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు. స్పీకరుపై బీఆర్ఎస్ ఎమ్మెల్యే చేసిన ఏకవచన వాఖ్యలకు నిరసనగా ఆదివారం మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం చౌరస్తా వద్ద అజ్జు యాదవ్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యేలు కేటీఆర్, జగదీశ్వర్ రెడ్డి దిష్టిబొమ్మలను కాంగ్రెస్ శ్రేణులు దహనం చేశారు. బీసీ సెల్ మండలాధ్యక్షుడు బంక చిరంజీవి యాదవ్, యూత్ కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షుడు వాసరి అజయ్, సేవాదళ్ మండ లాధ్యక్షుడు అరకల శ్రీకాంత్, కాంగ్రెస్ పార్టీ వర్కర్స్ జిల్లా ధ్యక్షుడు ఆంకర్ మధు, తదితరులు పాల్గొన్నారు.

ఎస్సీ వర్గీకరణ చట్టం చేసి ఉద్యోగ నియమకాలు జరపాలి

- ఎంఈఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చేబర్తి యాదగిరి
- జిల్లా అధ్యక్షులు మరాఠీ సంతోష్

నవతెలంగాణ-సిద్దిపేటకలెక్టరేట్

ఎమ్మార్పీఎస్, అనుబంధ సంఘాల నేతృత్వంలో ఎస్సీ వర్గీకరణలో లోపాలను సవరిస్తూ వెంటనే చట్టం చేస్తూ, గ్రూప్-1, గ్రూప్-2, గ్రూప్-3 , హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ నియామకాలు ఆపి, వర్గీకరణ చట్టం అయ్యాకే నియామకాల జరుపాలని డిమాండ్ చేస్తూ సిద్దిపేట జిల్లా కలెక్టరేట్ ముందు గత 4రోజులుగా చేస్తున్న నిరసన దీక్ష ఆదివారం 5వ రోజు చేరుకుంది ఈ దీక్షలో ఎంఈఎఫ్ (మాదిగ ఉద్యోగుల సమాఖ్య) జిల్లా అధ్యక్షులు మరాఠీ సంతోష్ మాదిగ నేతృత్వంలోని జరిగిన నిరసన దీక్షలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మరాఠీ చేబర్తి యాదగిరి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఎస్సీ వర్గీకరణ చట్టబద్ధత కల్పిస్తూ వెంటనే ఎస్సీ లోని 59 కులాలుకు న్యాయం చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేసినారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నిండు శాసనసభలో ఇచ్చిన బాట నిలబెట్టుకోవాలని వారు తెలిపా రు. లేనియెడల భవిష్యత్ కార్యాచరణ చేసి ప్రభుత్వానికి తగిన బుద్ధి చెప్తామన్నారు. ఆర్గనైజర్ సెక్రెటరీ ఉప్పర పల్లి నాగభూషం, ఏర్పుల రామకృష్ణన్,ఉపాధ్యక్షులు కర్రోల్ల విజయ్ కుమార్, ఎంఈఎఫ్ జిల్లా కోశాధికారి చదర్పల్లి నరేష్ చంద్రపురం కనకయ్య, తదితరులు పాల్గొన్నారు.



పేద వధువు పెళ్లికి రూ.10వేల సాయం



నవతెలంగాణ-నంగునూరు: నంగునూరు గ్రామానికి చెందిన కందికట్ల కిషన్ సోదరి వివాహానికి కాంగ్రెస్ నాయకుడు, ఫార్మర్ ఫస్ట్ ఫౌండేషన్ చైర్మెన్ గాధగోని చక్రధర్ గౌడ్ తన వంతు సాయంగా రూ.10 వేలు అందించారు. నంగునూరు మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు గోనెపల్లి శివప్రసాద్ గౌడ్ చేతుల మీదుగా ఈ మొత్తాన్ని వధువుకు శనివారం రాత్రి అందజేశారు. ఈ కార్యక్రమంలో నంగునూరు యువజన కాంగ్రెస్ కార్య నిర్వాహక అధ్యక్షుడు దేవులపల్లి రాజు, మండల శాఖ అధ్యక్షుడు సాయి శ్యామ్, కాంగ్రెస్ నాయకులు ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

క్వింటాల్ బియ్యం అందజేత

నంగునూరుకు కందికట్ల కిషన్ సోదరి వివాహానికి టీపీసీసీ కార్యదర్శి దేవులపల్లి యాదగిరి, కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ మాజీ జిల్లా సెల్ అధ్యక్షుడు బొమ్మల యాదగిరి కలిసి తమ వంతు సాయంగా 100 కేజీల బియ్యం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు రాగుల కృష్ణ, మండల ఉపాధ్యక్షుడు శివప్రసాద్ గౌడ్, యువజన కాంగ్రెస్ కార్యవర్గ అధ్యక్షుడు దేవులపల్లి రాజు, కాంగ్రెస్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వం సీఎం ఆర్ఎఫ్ నిధులు పెంచాలి

- ఎమ్మెల్సీ డాక్టర్ యాదవ రెడ్డి

నవతెలంగాణ-గజ్వేల్



ప్రభుత్వం సీఎం సహాయ నిధి నిధులు పెంచాలని మెదక్ ఎమ్మెల్సీ డాక్టర్ యాదవ రెడ్డి అన్నారు. ఆదివారం గజ్వేల్ మండలం కోనాపూర్ చెందిన అశోక్కు రూ.17 వేల సీఎం సహాయ నిధి చెక్కులు అందజేయగా వర్గల్ మండలం జబ్బాపూర్ చెందిన భాస్కర్కు రూ.7 వేలు చెక్కులను ఆయన అందించారు. లక్షలు ఆసుపత్రి ఖర్చు అయితే అందులో సగం వరకు ప్రభుత్వం సహాయం అందించినది ఆయన గుర్తు చేశారు. ప్రస్తుత ప్రభుత్వం ఇంటికి ఆసుపత్రికి పేషెంట్ వెళ్తే బస్ చార్జీలు చెల్లిస్తున్నట్లు సీఎం సహాయం చెక్కులను పరిశీలిస్తే తెలుస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో కొండపోచమ్మ మాజీ డైరెక్టర్ నిమ్మ రమేష్ తదితరులు ఉన్నారు.

మెదక్ ఎంపీకి కృతజ్ఞతలు

నవతెలంగాణ-తొగుట



ఎంపీ సహకారంతో గ్రామాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తానని తాజా మాజీ సర్పంచ్ చిక్కుడు చంద్రం అన్నారు. ఆదివారం తుక్కాపూర్ గ్రామంలో మెదక్ ఎంపీ మాధవనేని రఘునందన్ రావు మంజూరు ఎంజీఎస్ఆర్ఇజీఎస్ రూ. 10 లక్షల నిధులు సీసీ రోడ్డు నిర్మాణం పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మెదక్ ఎంపీ శ్రీ మాధవనేని రఘునందన్ రావుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. గ్రామాన్ని అభివృద్ధి చేసేందకు మరిన్ని నిధులు తీసుకువచ్చి గ్రామాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తానని చెప్పారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉప సర్పంచ్ లింగాల స్వామి, వార్డు మెంబర్లు బోయిన మురళి, బర్రెటంకల రవి, బోయిని బాల్ రాజు, బర్రెటంకల స్వామి, పాల్గొన్నారు.

పార్టీ కార్యకర్తలకు అండగా ఉంటాం

మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్ రావు

నవతెలంగాణ-సిద్దిపేట/సిద్దిపేటరూరల్



రెండు కుటుంబాలకు బీఆర్ఎస్ పార్టీ ఇన్సూరెన్స్ రూ. 4 లక్షల ప్రమాద భీమా చెక్కుని మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్ రావు ఆదివారం క్యాంప్ కార్యాలయంలో పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీలో పని చేసే ప్రతి కార్యకర్తను పార్టీ గుర్తిస్తుందనీ, పార్టీ కార్యకర్తలను కాపాడుకుటుందన్నారు. సిద్దిపేట నియోజక వర్గంలో 57 మంది కార్యకర్తల కుటుంబాలకు రూ.1.4 కోట్లు అందిం చామన్నారు. ఇటీవల నారాయణరావుపేటకు చెందిన మండే పల్లి రాజు రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. అదేవిధంగా సిద్దిపేట పట్టణం భారత్ నగర్‌కు చెందిన బొజ్జ లక్ష్మి నారాయణ రోడ్డు ప్రమాదం లో మృతి చెందగా, బాధిత కుటుంబాలకు ఇన్సురెన్స్ చెక్కులని అందించినట్లు తెలిపారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

క్యాంపు కార్యాలయంలో 184 మంది లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులను మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్ రావు ఆదివారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీఆర్ఎస్ పార్టీ ప్రభుత్వంలో ఉన్నపుడు ఎలా ఉన్నదో ఇప్పుడు ఎలా ఉన్నదో ప్రజలు అర్థం చేసుకుంటు న్నారన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత అన్ని రంగాలలో వెనుకబడిపోయామన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

ఎస్సీ, ఎస్టీ ప్రజాప్రతినిధులంటే బీఆర్ఎస్‌కు చిన్న చూపు

గవర్నర్, స్పీకర్లను కూడా వదలని కేటీఆర్, హరీశ్

నవతెలంగాణ-గజ్వేల్



ఎస్సీ, ఎస్టీ ప్రజాప్రతినిధులంటే బీఆర్ఎస్ పార్టీకి చిన్నచూపు అని, రాజ్యాంగబద్ధంగా నియమితులైన గవర్నర్, శాసన సభాపతిలను కూడా వారు వదలలేదని డీసీసీ అధ్యక్షులు, గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే తూముకుంట నర్సారెడ్డి విమర్శించారు. గజ్వేల్‌లో నర్సారెడ్డి ఆధ్వర్యంలో జగదీష్ రెడ్డి, కేటీఆర్‌ల దిష్టిబొమ్మలను దహనం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రంలో అధికారం కోల్పోయినా కేసీఆర్ కుటుంబానికి అహంకారం తగ్గలేదని విమర్శించారు. అసెంబ్లీలో శాసన సభాపతి దళితుడనే చిన్న చూపుతో ఎమ్మెల్యే జగదీశ్ రెడ్డి అగౌరవ పరచగా, చివరకు గవర్నర్‌ను కాంగ్రెస్ కార్యకర్త అంటూ మాట్లాడడం సిగ్గుచేటన్నారు. శాసనసభలో సంఘటనల పట్ల స్పీకర్‌కు క్షమాపణ చెప్పకుండా వారు అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన చేపట్టి కలంకం తెచ్చారన్నారు. జగదీష్ రెడ్డి శాసన సభ సభ్యత్వాన్ని రద్దు చేసే వరకు ప్రజాస్వామ్యబద్ధంగా, శాంతియుత పద్ధతుల్లో నిరసన తెలియజేస్తామన్నారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యే వ్యవహారాన్ని వెంటనే ఎథిక్స్ కమిటీకి పంపించాలని డిమాండ్ చేశారు. అభివృద్ధి పేరిట కేసీఆర్ చేసిన అప్పులు, వడ్డీలకే రాష్ట్ర ఆదాయం వెళ్తుండగా, మల్లన్న సాగర్, కొండపోచమ్మ రిజర్వాయర్ నిర్మాణాల అక్రమాలపై దర్యాప్తు జరిపిస్తామన్నారు. నిర్వాసితులను నిండా ముంచిన బీఆర్ఎస్ నేతలకు బాధిత కుటుంబాల ఉసురు తప్పక ముడుతుందన్నారు. గత ప్రభుత్వంలో గజ్వేల్ నియోజకవర్గానికి రూ.100 కోట్ల పంట రుణమాఫీ చేయగా, కాంగ్రెస్ రూ.237 కోట్ల మాఫీ చేసినట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో గజ్వేల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మెన్ వంటేరు నరేందర్ రెడ్డి, మాజీ కార్పొరేషన్ చైర్మెన్ భూమిరెడ్డి, యూత్ కాంగ్రెస్ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు అంక్షారెడ్డి, వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మెన్ సర్దార్ ఖాన్, మాజీ మున్సిపల్ చైర్మెన్ భాస్కర్, పీసీసీ నాయకులు సాజిద్ బేగ్ పెద్ద ఎత్తున కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

నవతెలంగాణ

సమగ్ర తెలుగు దినపత్రిక

5

మెదక్, సంగారెడ్డి, సిద్దిపేట

సోమవారం | 17 మార్చి 2025 | www.navatelangana.com

వృధాగా పోతున్న భగీరథ నీరు

-పట్టించుకోని అధికారులు

నవతెలంగాణ-రాయపోల్

మండల కేంద్రంలో ఎస్సీ కాలనీలోని వినాయకుని గుడి దగ్గర ఉన్న మిషన్ భగీరథ వాటర్ ట్యాంక్ పైపు లీకేజీ అవుతూ మిషన్ భగీరథ నీరు వృధాగా పోతుంది. గత కొద్ది రోజుల నుంచి నీరు లీకేజీ అవుతున్నప్పటికీ అధికారులు పట్టించుకోకపోవడం లేదు. దీని వలన కాలనీవాసులకు నీటి ఎద్దడి తలెత్తుతుంది. ఈ ట్యాంకు ద్వారా ఎస్సీ కాలనీ ప్రజలకు నీరు సరఫరా అవుతుంది. ఈ సమస్య చాలా రోజుల నుంచి ఎదురవుతున్నప్పటికీ అధికారుల దృష్టికి తీసుకువెళ్లిన పరిష్కరించడం లేదు. ఆదివారం ఉదయం నుంచి లీకేజీ వల్ల ప్రస్తుతం వాటర్ ట్యాంకులో నీళ్లు నిలువ ఉండడం లేదు. మిషన్ భగీరథ నీటి సమస్య ఆ నీరు లీక్ కావడం వలన ఆ రోడ్డు గుండా నడవడానికి కూడా ఇబ్బంది అవుతుందని సంబంధిత అధికారులకు పలుమార్లు విన్నవించినప్పటికీ చర్యలు తీసుకోవడం లేదు. ఇప్పటికైనా ఈ సమస్యను పరిష్కరించాలని ఎస్సీ కాలనీ ప్రజలు వాపోతున్నారు.



కొమ్మూరిని పరామర్శించిన ఎంపీ, ఎమ్మెల్యే



నవతెలంగాణ-మద్దూరు

జనగామ జిల్లా కాంగ్రెస్ డీసీసీ అధ్యక్షుడు, చేర్యాల మాజీ ఎమ్మెల్యే కొమ్మూరి ప్రతాప్ రెడ్డి, తల్లి కొమ్మూరి సత్తమ్మ, ఇటీవల మృతి చెందడంతో భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి, జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి, సిద్దిపేట జిల్లా డీసీసీ అధ్యక్షుడు మాజీ ఎమ్మెల్యే తూముకుంట నర్సిరెడ్డిలు ఆదివారం కొమ్మూరి కుటుంబాన్ని పరామర్శించే ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ గిరి కొండల్ రెడ్డి, మాజీ ఎంపీపీ బద్దిపడగ కృష్ణారెడ్డి, బీఆర్ఎస్ మండల అధ్యక్షులు మేక సంతోష్ కుమార్, తదితరులున్నారు.

అంబలి కేంద్రాన్ని ప్రారంభించిన మున్సిపల్ చైర్ పర్సన్



నవతెలంగాణ-సిద్ధిపేట

పట్టణంలోని మోహిన్ పురా వెంకటేశ్వర స్వామి దేవాలయంవద్ద శ్రీనివాస సేవా సమితీ ఆధ్వర్యంలో వికాస తరంగిని వారి నేతృత్వంలో చేపట్టిన అంబలి పంపిణీ కేంద్రాన్ని మున్సిపల్ చైర్ పర్సన్ కడవేరుగు మంజుల రాజనర్సు ఆదివారం ప్రారంభించారు. పట్టణంలో 45 రోజుల పాటు అంబలి, మజ్జిగ పంపిణీని చేయనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో అయిత పురుషోత్తం, బుక్క రాములు, డాక్టర్ విశ్వనాథం, చక్రపాణి, కొండ రమేష్, తడిసిన రమాదేవి తదితరులు పాల్గొన్నారు.

కమలాకర్‌ను సన్మానించిన ఎమ్మెల్యే



నవతెలంగాణ-మద్దూరు

బీఆర్ఎస్వీ స్టేట్ జనరల్ సెక్రెటరీ జంగిటి కమలాకర్‌కు ఉస్మానియా యూనివర్సిటీ డాక్టరేట్ అవార్డు ప్రకటించడంతో కమలాకర్‌ను జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి, ఆదివారం శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ బద్దిపడగ కృష్ణారెడ్డి, చేర్యాల మున్సిపల్ మాజీ వైస్ చైర్మెన్ నిమ్మ రాజీవ్ రెడ్డి, నాయకులు శశిధర్ రెడ్డి, నాగేశ్వరరావు, తదితరులు ఉన్నారు.

ప్రజా వ్యతిరేక చర్యలకు పాల్పడుతున్న కాంగ్రెస్



నవతెలంగాణ-గజ్వేల్

అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ఏడాది నరలోనే ప్రజా వ్యతిరేక చర్యలకు పాల్పడుతుందని బీఆర్ఎస్ జిల్లా నాయకులు కళ్యాణ్ కర్ నర్సింగరావు అన్నారు. ఆదివారం ఆయన స్థానిక విలేకరులకు మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలు ఒక్కటి కూడా పూర్తిస్థాయిలో అమలు నోచుకోలేదన్నారు. పింఛన్లు పెంచలేదని, తులం బంగారం, లక్షలు నగదు కాంగ్రెస్ ప్రభుత్వానికి జ్ఞాపకం ఉందా ప్రశ్నించారు. మహిళలకు, యువకులకు భరోసముచ్చట మర్చిపోయిం దన్నారు. ప్రశ్నించిన పాపానికి మాజీ మంత్రుల దిష్టిబొమ్మలను దగ్ధం చేస్తున్నారని ఇది విడ్డూరం అన్నారు. గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పరిధిలో రింగ్ రోడ్డు, కోట మైసమ్మ రోడ్లు పూర్తి చేయాలని డిమాండ్ చేశారు.

గ్రామాల్లో మంచినీటి కొరతను తీర్చండి



నవతెలంగాణ-గజ్వేల్

గ్రామాల్లో మంచినీటి కొరతను తీర్చాలని బీజేపీ గజ్వేల్ మండలం ఉపాధ్యక్షులు బారు అరవింద్ కోరారు. ఆదివారం మాట్లాడుతూ.. మిషన్ భగీరథ నీరు గ్రామాల్లో తగ్గిపోయిందని తిరిగి పాత బోరింగ్ లపై ఆధారపడి వలసి వస్తుందన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి చర్యలు చేపట్టాలన్నారు. అదేవిధంగా రైతులకు సాగునీరు అందించాలని డిమాండ్ చేశారు. ఇరిగేషన్ అధికారులు స్పందించి చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేశారు.

ప్రజాశాంతి పార్టీ రాష్ట్ర కోఆర్డినేటర్‌గా బందారం బాబు



నవతెలంగాణ-మద్దూరు

దూల్మిట్ట మండల కేంద్రానికి చెందిన బందారం బాబును ప్రజాశాంతి పార్టీ రాష్ట్ర కోఆర్డినేటర్‌గా నియమించినట్లు ఆ పార్టీ అధ్యక్షులు కేఏ పాల్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా బందారం బాబు మాట్లాడుతూ.. నాపై నమ్మకంతో పార్టీ రాష్ట్ర కోఆర్డినేటర్‌గా నియమించినందుకు రాష్ట్ర అధ్యక్షులు కేఏ పాల్‌కు కృతజ్ఞతలు తెలుపుతున్నాను. పార్టీ విధివిధానాలకు లోబడి పని చేస్తానని, రాష్ట్రంలో పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కమిటీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

వధూవరులను ఆశీర్వాదించిన ఎమ్మెల్యే



నవతెలంగాణ-తొగుట

సిద్దిపేట పట్టణంలోని యాదవ ఫంక్షన్ హాల్లో మండలంలోని కాన్గల్ గ్రామానికి బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ముడికే కనకయ్య సోదరుని కుమార్తె లాస్యశ్రీ (స్వప్న)- రాజ్‌కుమార్‌ల వివాహం జరిగింది. ఈ వివాహ వేడుకల్లో దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి హాజరై నూతన వధూవరులను ఆశీర్వాదించారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు జీడిపల్లి రాంరెడ్డి, నాయకులు బాసి రెడ్డి శ్రీకాంత్ రెడ్డి, కొండాపూర్ రాజిరెడ్డి, దోమల కొమురయ్య తదితరులు పాల్గొన్నారు.

నూతన పంచాంగం ఆవిష్కరించిన ఎంపీ



నవతెలంగాణ-గజ్వేల్

గజ్వేల్ పట్టణంలోని శ్రీ సత్యసాయి దేవాలయంలో ఆదివారం గజ్వేల్ డివిజన్ బ్రాహ్మణ సేవ సంఘ సమాఖ్య వారి ఉగాది నూతన సంవత్సర పంచాంగంను ఎంపీ రఘునందన్ రావు ఆవిష్కరిం చారు. ఈ సందర్భంగా ఎంపీని గజ్వేల్ డివిజన్ బ్రాహ్మణ సేవా సంఘ సమాఖ్య అధ్యక్షులు శంకర్ పంతులు ఆధ్వర్యంలో చాలువాతో సత్కరించి జ్ఞాపిక అందజేశారు. అనంతరం ఎంపీ మాట్లాడుతూ.. బ్రాహ్మణ సంఘంకు ఎల్లవేళలా అండగా ఉంటామని, మంచి కార్యక్రమానికి ఆహ్వానించిన బ్రాహ్మణ పెద్దలకు ధన్యవాదాలు తెలిపారు.

ఎన్నికల హామీలను వెంటనే నెరవేర్చాలి

- టీపీటీఎఫ్ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు జి.తిరుపతిరెడ్డి



నవతెలంగాణ-సిద్దిపేట

సీఎం రేవంత్ రెడ్డి ఎన్నికల హామీలను వెంటనే నెరవేర్చాలని టీపీటీఎఫ్ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు జి.తిరుపతిరెడ్డి కోరారు. ఆదివారం తెలంగాణ ప్రొగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ సిద్దిపేట జిల్లా కమిటీ సమావేశం ఉపాధ్యాయ భవన్‌లో జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. శాసనమండలిలో సీఎం మాట్లాడుతూ ఉపాధ్యాయులు ఏ కోరికలు కోరకూడదు అనడం సోచనీయం, చాలా విచారకరమన్నారు. సీపీఎస్ రద్దు చేస్తామని, ఉద్యోగ, ఉపాధ్యాయులకు సంబంధించిన ఫే రివిజన్ కమిషన్‌ను వెంటనే ఏర్పాటు చేసి, ఆరు నెలల్లోగా అమలు చేస్తామని హామీలు ఇచ్చారని తెలిపారు. వాయిదాలు వేస్తూ ఉపాధ్యాయ, ఉద్యోగుల ఆకాంక్షల్ని తుంగలో తొక్కుతున్నారన్నారు. ఉద్యోగ, ఉపాధ్యాయులకు హక్కుగా రావాల్సిన డీఏలు, పీఆర్సీలు వెంటనే ఇవ్వాలన్నారు. 2023 జూలై నుండి అమలు కావాల్సిన పీఆర్సీని 30 శాతం ఫిట్మెంట్తో వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. లేనియెడల ఉద్యోగ, ఉపాధ్యాయ జేఏసీతో పెద్ద ఎత్తున ఆందోళన చేపడుతామని అన్నారు. ఐక్య కార్యాచరణ సమితి ఏప్రిల్ ఒకటి నుండి తమ కార్యాచరణను ప్రకటించిందని, పెద్ద ఎత్తున ఉపాధ్యాయులు తరలివచ్చి ఆందోళన విజయవంతం చేయనున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి రాజయ్య, జిల్లా అధ్యక్షులు విజయేందర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి నరేందర్, జిల్లా కమిటీ సభ్యులు నరసింహారెడ్డి, సత్యనారాయణ, శివాజీ, అజీజ్, రామ్ రెడ్డి, పాపిరెడ్డి, మంజుల, ప్రభాకర్, రాష్ట్ర కౌన్సిలర్లు జమీర్ మోహియొద్దీన్, జానకి రాములు, తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబాలను పరామర్శించిన హరీశ్ రావు

నవతెలంగాణ-సిద్ధిపేట

చిన్నకోడూరు మండల కేంద్రంలో ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడ్డ గన్ మెన్ గణేష్‌ను మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్ రావు పరామర్శించారు. అదేవిధంగా మండల కేంద్రంలో హమాలీ సంఘం అధ్యక్షులు మల్లేశం ఇటీవల మృతి చెందగా వారి కుటుంబాన్ని, చౌడారం గాడి చెర్ల పల్లి గ్రామానికి చెందిన మాజీ రేషన్ డీలర్ రాజేశం తండ్రి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా వారి కుటుంబాన్ని, అల్లీపూర్ గ్రామానికి చెందిన పార్టీ సీనియర్ నాయకులు రాజేశం గౌడ్ భార్య మాజీ సర్పంచ్ అనసూయ అనారోగ్యంతో మృతి చెందగా వారి కుటుంబాన్ని పరామర్శించారు. కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.



హరిత సేన కమిటీల నియామకం

నవతెలంగాణ-మర్కుక్

మాజీ రాజ్యసభ సభ్యులు జోగేపల్లి సంతోష్‌రావు చేపట్టినటువంటి మహెూత్తర కార్యక్రమం గ్రీన్ ఇండియా ఛాలెంజ్‌ను విజయవంతంగా నిర్వహించాలని ఇండియా చాలెంజ్ రాష్ట్ర కోఆర్డినేటర్ గరిపెల్లి సతీష్ , ప్రొఫెసర్ శ్రీనివాస్ విష్ణులు సూచించారు. ఆదివారం మండల పరిధిలోని అంగడికిష్టాపూర్ గ్రామంలోని పంక్షన్ హాల్‌లో వారు గ్రీన్ ఇండియా చాలెంజ్ సిద్దిపేట జిల్లా ఇంచార్జి చేప్యాల రాజేశ్వరరావు ఆధ్వర్యంలో గజ్వేల్ నియోజకవర్గ హరితసేన కమిటీలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. హరిత సేన గజ్వేల్ నియోజకవర్గ ఇంచార్జిగా సినీ హీరో అనిల్ మొగిలిని నియమించారు. మర్కుక్ కొఆర్డినేటర్‌గా రాపోలు రమేష్ గౌడ్ (రాము), జగదేవపూర్ కోఆర్డినేటర్లుగా తీగుల్ల బాలకృష్ణ, జయమ్మ, భాస్కర్, ప్రవీణ్ కసిరెడ్డి ప్రవీణ్ రెడ్డి, బూడిద రమేష్ గౌడ్, ప్రసాద్, నియామకం చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు తదితరులున్నారు.



ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలి : తపస్ రాష్ట్ర కార్యదర్శి



నవతెలంగాణ-సిద్దిపేట

ఎన్నికల ముందు ఉపాధ్యాయ ఉద్యోగుల సమస్యలు అన్ని తీర్చుతామని, ఉపాధ్యాయులకు త్రిశంకు స్వర్గాన్ని చూపించిన సీఎం రేవంత్ రెడ్డి ఎన్నికల తర్వాత రాష్ట్ర ఆర్థిక పరిస్థితి వంకతో మొండిచేయి చూపడం దారుణమని తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర కార్యదర్శి శ్రీనాకర్ రెడ్డి అన్నారు. స్థానిక వీఏఆర్ బంక్వేట్ హాల్లో జిల్లా అధ్యక్షులు ఊడెం రఘువర్ధన్ రెడ్డి అధ్యక్షతన నిర్వహించిన ముఖ్య కార్యకర్తల సమావేశానికి హాజరైన ఆయన మాట్లాడుతూ.. ఎన్నికల కంటే ముందు ఉద్యోగ, ఉపాధ్యాయుల సమస్యలను తీర్చడానికి హామీలు ఇచ్చినపుడు రాష్ట్ర ఆర్థిక పరిస్థితి గురించి ఆలోచించలేదా అని ప్రశ్నించారు. ఆచరణ సాధ్యం కానీ ఉచితాలను ఇస్తూ ఉద్యోగులకు మాత్రమే ఆర్థిక పరిస్థితి అని చెప్పడం దారుణంగా ఉందన్నారు. రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు వంగ నర్సిరెడ్డి మాట్లాడుతూ.. ఇచ్చిన హామీలను నెరవేర్చమని కోరితే, జీతాలు ఇవ్వడమే గొప్ప అని శాసనసభ సాక్షిగా హామీలను తుంగలో తొక్కాడని అన్నారు. జిల్లా అధ్యక్షులు రఘు వర్ధన్ రెడ్డి మాట్లాడుతూ.. ఉద్యోగ ఉపాధ్యాయుల సమస్యల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించిన గత ప్రభుత్వ తోవలోనే ప్రస్తుత ప్రభుత్వం వెళుతుందని అన్నారు. ఉపాధ్యాయులకు ఇచ్చిన హామీలను నెరవేర్చకుంటే తెలంగాణ ఉపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా నిరసన తెలియజేస్తామ న్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు వైవి శశి, జిల్లా బాధ్యులు లింగమూర్తి, శ్రీనివాస్ రెడ్డి, మండల అధ్యక్షులు దేవదాస్, జైపాల్, శ్రీకాంత్ పాల్గొన్నారు.

నా ఉద్యోగాలకు హరీశ్ రావు ఇచ్చిన డబుల్ బెడ్ రూమ్ ఇల్లే స్ఫూర్తి

నవతెలంగాణ-సిద్దిపేట

నా ఉద్యోగాలకు హరీశ్ రావు ఇచ్చిన డబుల్ బెడ్ రూమ్ ఇల్లే స్ఫూర్తినీ ఇచ్చిందని, నాలుగు ప్రభుత్వ ఉద్యోగాలు సాధించానని సల్మా నేహా అన్నారు. నాల్గు ఉద్యోగాలు సంపాదించి ఆ ఆనందం పంచుకోవాలని మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్ రావుని సిద్దిపేట క్యాంప్ కార్యాలయంలో కలిశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. గతంలో మేము కిరాయి ఇంట్లో ఉండే వాళ్ళము, అందుకు నాకు చదివేందుకు ఆర్థిక పరమైన, ఇంటి పరిస్థితులు ఇబ్బందులు వచ్చేవని, కానీ బిఆర్ఎస్ ప్రభుత్వంలో హరీశ్ రావు డబుల్ బెడ్ రూమ్ మంజూరు చేయడంలో ఒక స్థిరత్వం వచ్చిందన్నారు. పేద కుటుంబం అయిన ఆర్థిక పరంగా ఇల్లు కిరాయి కట్టకుండా కొంత ఉపశమనం వచ్చిందన్నారు. 2024లో గురుకులం లో మహత్మ జ్యోతి రావు పూలె రెసిడెన్షియల్ స్కూల్, లాంగ్వేజ్ పండిట్, స్కూల్ అసిస్టెంట్ దౌల్తాబాద్ మండలం ముబురాస్ పూర్ జిల్లా పరిషత్ పాఠశాలలో ఉపాధ్యాయురా లుగా ఉద్యోగం, జూనియర్ లెక్చరర్ గా 2025 మార్చ్ 13లో ఉద్యోగం హన్మకొండలో సాధించానని చెప్పారు. మంచిగా చదివి నలుగురికి ఆదర్శంగా నిలవాలి అన్న మాటను నిజం చేసిందని సల్మా నేహాని ఎమ్మెల్యే హరీశ్‌రావు అన్నారు. భర్త మెకానిక్ అని, భర్త కష్టం చూసి కుటుంబ పరిస్థితి చూసి ఒక వైపు కుటుంబ బాధ్యత మరో వైపు ఏదో సాధించాలని తపన తో కష్ట పడి చదివి నాలుగు ఉద్యోగాలు సంపాదించి ఎంతో మంది కి ఆదర్శం నిలిచిందని సల్మా నేహాను మెచ్చుకున్నారు.



సీఎంఆర్ఎఫ్ పేద ప్రజలకు ఎంతో ఉపయోగం



నవతెలంగాణ-తొగుట

సీఎంఆర్ఎఫ్ పేద ప్రజలకు ఎంతో ఉపయోగమని, పేద ప్రజల ఆరోగ్యం కోసం ఎమ్మెల్యే కృషి చేస్తున్నారని మాజీ వైస్ ఎంపీపీ బసిరెడ్డి శ్రీకాంత్ రెడ్డి అన్నారు. ఆదివారం మండలంలోని కాన్గల్ గ్రామంలో ముడికే ఐలవ్వ రూ.11వేల, ముతోల్లా శాంతవ్వ రూ.20,500ల, పాపాగారి పోషవ్వ రూ.14వేల బాధిత కుటుంబ సభ్యులకు సీఎం సహాయ నిధి చెక్కులు పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి ఆదేశాల మేరకు గ్రామానికి చెందిన లబ్దిదారులకు పంపిణీ చేశామన్నారు. పేద ప్రజల ఆరోగ్యానికి ఆర్థిక భరోసా ముఖ్య మంత్రి సహాయ నిధి ఎంత సహకారం ఉంటుందన్నారు. అనారోగ్యంతో బాధపడుతూ చికిత్స కోసం ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న వారికి సీఎం సహాయ నిధి చెక్కులు ఎంతో ఉపయోగప డుతున్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో బొమ్మడ కరుణాకర్, తదితరులు పాల్గొన్నారు.

జన సంద్రమైన మల్లన్న జాతర

- జోరుగా సాగిన 9 వ వారం
- పట్నాలు వేసి బోనాలు చెల్లింపు



నవతెలంగాణ-కొమురవెల్లి

కొమురవెల్లి మల్లికార్జున స్వామి బ్రహ్మో త్సవాల సందర్భంగా తొమ్మిదో ఆదివారం జాతరకు భక్తులు వేలాదిగా పోటెత్తారు. ఆలయ పరిసరాలన్నీ జనసంద్రంతో నిండిపోయాయి. తలనీలలు సమర్పించి ధర్మగుండంలో స్నానమా చరించిన భక్తులు మల్లన్నకు బోనం నివేదించి పట్నాలు వేసి మొక్కులు చెల్లించుకున్నారు. భక్తులు కోరిన కోరికలు నెరవేర్చాలని గంగరేగు చెట్టుకు ముడుపులు కట్టారు. అనంతరం శీఘ్ర, అతి శీఘ్ర, ధర్మ దర్శనాల ద్వారా క్యూ క్యూలైన్లలో వెళ్లి దర్శించుకున్నారు. స్వామి వారి దర్శనానికి సుమారు 4 గంటల సమయం పట్టింది. అనంతరం విజయచల గుట్టపై ఉన్న ఎల్లమ్మ తల్లికి బెల్లం పానకం కల్లుసాక పోసి బోనాలు నివేదించి మొక్కులు తీర్చుకున్నారు. కమిటీ సభ్యులు, ఆలయ ఈవో రామాంజ నేయులు, ఆలయ సూపరిండెంట్, బుద్ధి శ్రీనివాస్, ఆలయ ప్రధాన అర్చకులు మహదేవుని మల్లికార్జున్ ఏర్పాట్లను పరిశీలించగా కొముంరవెల్లి ఎస్ఐ రాజు భారీ బందోబస్తు నిర్వహించారు.

అక్షర జ్ఞానమే మహిళా చైతన్యానికి నాంది

- దళిత ఆదివాసి లేడీ ఎంటర్ ఫెన్యూర్స్ అసోసియేషన్ అధ్యక్షులు బీఎన్ రత్న

నవతెలంగాణ-రాయపోల్

అక్షర జ్ఞానంతోనే మహిళలు చైతన్యవం తులు అవుతారని ఆడపిల్లలు అందరూ చదువుకొని అందరూ ఎదగాలని దళిత ఆదివాసి లేడీ ఎంటర్ ఫెన్యూర్స్ అసోసియే షన్ అధ్యక్షులు బిఎన్ రత్న విద్యావేత్త డా.కొరవి వినయకళ అన్నారు. ఆదివారం స్ఫూర్తి భవన్ ఖైరతాబాద్ హైదరాబాదులో ఆదర్శ సేవా సమితి ఎన్జీవో ఆధ్వర్యంలో సుధామాల అంజలి కుమారి అధ్యక్షతన ప్రపంచ మహిళ దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ రంగాల్లో సేవలు అందిస్తున్న మహిళలకు సన్మానం చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ.. మహిళలు అంటేనే బానిసలుగా చూస్తున్న ఈ దేశంలో మహిళా సాధికారత సాధిస్తేనే మహిళలకు న్యాయం జరుగుతుందన్నారు. లింగ వివక్ష లేకుండా స్త్రీ పురుషులకు సమాన హక్కులను కల్పించి స్వేచ్ఛాయుత వాతావరణంలో జీవించే విధంగా చూస్తే మహిళలు అన్ని రంగాలలో పురుషులతో పాటు సమానంగా అభివృద్ధి చెందగలుగుతారు. మహిళలంటేనే చిన్న చూపు చూస్తూ కేవలం పురుషులకు సేవ చేయడానికి, ఇంటి పని, పిల్లల ఆలన పాలన చూసుకోవడానికి పరిమితం చేస్తున్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్ని చట్టాలు తీసుకువచ్చిన మహిళలపై దాడులు మాత్రం అరికట్టలేకపోతున్నారు. మహిళ సాధికారత సాధించి పురుషులతో పాటు సమానంగా చూసిన రోజే నిజమైన మహిళ దినోత్సవం అన్నారు. టియు జేఏసీ చైర్మెన్ సుల్తాన్ యాదగిరి, కళాకారుడు డోలక్ యాదగిరి, వేముల యాదగిరి, తదితరులు పాల్గొన్నారు.



సైబర్ నేరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

- త్రీటౌన్ సీఐ విద్యాసాగర్

నవతెలంగాణ-కొండపాక

సైబర్ నేరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని 3 టౌన్ సీఐ విద్యాసాగర్ అన్నారు. కొండపాక మండలం అంకిరెడ్డి పల్లి గ్రామంలో పోలీస్ కళాబృందం ఆధ్వర్యంలో కనువిప్పు కార్యక్రమం శనివారం రాత్రి జరిగింది. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ.. ఆశ, భయము అనే పేరుతో సైబర్ నేరస్తులు సైబర్ నేరాలకు పాల్పడుతున్నారని పేర్కొన్నారు. బ్యాంకు అధికారులమని ఫోన్ చేస్తే నమ్మవద్దన్నారు. ఏదైనా సైబర్ నేరం జరిగితే వెంటనే 1930 కాల్ చేసి ఫిర్యాదు చేయాలని తెలిపారు. మోటార్ సైకిల్ వాహనదారులు తప్పకుండా హెల్మెట్ ధరించాలన్నారు. ప్రతి ఒక్కరూ రోడ్డు నిబంధనలు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలన్నారు. గంజాయి ఇతర మత్తు పదార్థాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తెలిపాడు. మూఢనమ్మకాలు,రోడ్డు ప్రమాదాలు, గంజాయి ఇతర మత్తు పదార్థాల వల్ల కలిగే అనర్థాలు, సామాజిక రుక్మతలపై సిద్దిపేట పోలీస్ కళాబృందం సభ్యులు బాలు, రాజు, తిరుమల, తెలంగాణ సాంస్కృతిక సారథి బృందం సభ్యులు శ్యాంసుందర్, ప్రకాష్, ప్రసాద్, కనకయ్య, బిక్షపతి నాటకం పాటల రూపంలో ప్రజలకు అవగాహన కల్పించారు.



స్నేహితుల దాతృత్వం

- మిత్రురాలి కుటుంబానికి రూ.25వేల ఆర్థిక సాయం
- ప్రభుత్వం ఆదుకోవాలని మిత్రుల వేడుకోలు

నవతెలంగాణ-కొండపాక

మిత్రత్వం కేవలం మాటల్లోనే కాదు, కార్యాచరణలోనూ ఉండాలని చాటిచెప్పిన సంఘటన ఇది. ఐదేళ్ల క్రితం భర్తను కోల్పోయిన ఓ మిత్రురాలి కుటుంబానికి ఆమె స్నేహితులు రూ.25 వేల ఆర్థిక సాయం, క్వింటాల్ బియ్యం అందజేశారు. వివరాల్లోకి వెళితే.. కొండపాక మండలంలోని సిరిసినగండ్ల గ్రామానికి చెందిన మిట్టపల్లి లలిత భర్త ఐదేళ్ల క్రితం గుండెపోటుతో మరణించారు. తన కొడుకుతో అద్దె ఇంట్లో ఉంటూ కూలీ పనులు చేస్తోంది. తనకు నా అనేవాళ్ళు ఎవరూ లేరు. ప్రస్తుతం ఆమె ఆరోగ్యమూ బాగుండడం లేదు. విషయం తెలుసుకున్న ఆమె స్నేహితులు లలితకు ఆర్థిక సాయం చేయాలని అనుకున్నారు. మిత్రులందరు కలిసి జమ చేసిన రూ.25 వేలు, క్వింటాల్ బియ్యాన్ని ఆదివారం లలితకు అందించారు. ప్రభుత్వం లలిత కుటుంబాన్ని ఆదుకోవాలని వారు విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా లలిత స్నేహితులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. తన కుటుంబ పరిస్థితి బాగాలేదని, ప్రభుత్వం స్పందించి డబుల్ బెడ్ రూమ్ ఇల్లు, కుటుంబ పోషణకు ఉపాధి చూపాలని కోరారు. స్నేహితుల మధ్య నిస్వార్థంగా కలిగే ప్రేమ, మానవీయత సమాజానికి ఆదర్శంగా నిలుస్తుందని స్థానికులు ప్రశంసిస్తున్నారు.

